TELANGANA RISING
CURE - PURE - RARE

www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక

# హంస కలం వార్త

HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి



EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:64 TUESDAY , JULY 14,2026 PAGES:8 COST: 4 /-

ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 64 మంగళవారం 14 జూలై 2026 పేజీలు :8 వెల: 4/-

## జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో

# సీఎం రేవంత్ రెడ్డి భేటీ

హంసకలం వార్త
జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేందుకు కీలక చర్యలు చేపట్టామని వ్యాఖ్యానించారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామని సీఎం వ్యాఖ్యానించారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్ స్కూల్లోనే అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ లోపల ఉన్న ప్రాంతంలో మిగతా2లో





# 'పార్టీ పేరు మార్చుకున్న చరిత్ర మీకే దక్కింది'..

## కేసీఆర్‌పై ఎంపీ చామల సెటైర్

హంసకలం వార్త : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. టికెట్ కోసం కొడుకు పేరు మార్చిన ఘనత కేసీఆర్ ది అంటూ వ్యాఖ్యానించారు. మంత్రి పదవి రాలేదనే కేసీఆర్ టీడీపీ నుంచి బయటకు వచ్చారన్నారు. పార్టీ 2లో

# 'సింగరేణి భరోసా యాత్ర' ప్రారంభించిన తెలంగాణ బీజేపీ



- తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయించిన నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం
- హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రారంభం

హంసకలం వార్త :సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)కు కేంద్ర ప్రభుత్వం తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయించిన నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఒదుకు తెలంగాణ బీజేపీ సోమవారం 'సింగరేణి భరోసా యాత్ర'ను ప్రారంభించింది. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మిగతా2లో

# సింగరేణి అధికారుల సమస్యలపై సత్వరమే సానుకూల నిర్ణయం తీసుకోండి

## సింగరేణి యాజమాన్యానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు



హంసకలం వార్త : సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న సుమారు 2,200 మంది అధికారులకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. కోల్ ఇండియా సంస్థల మాదిరిగా సింగరేణి అధికారుల మిగతా2లో

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా

# తెలంగాణ పిటిషన్



- పోలవరం, బనకచర్లపై పిటిషన్.. తెలంగాణకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ
- పోలవరం, కృష్ణా జలాల వినియోగం, బనకచర్ల అంశాలపై దాఖలైన వ్యాజ్యం
- ఏపీ చేపడుతున్న పనులపై స్టే విధిస్తూ నోటీసులు జారీ చేయాలని కోరిన తెలంగాణ
- పిటిషన్‌లో తీవ్ర సాంకేతిక లోపాలున్నాయన్న ధర్మాసనం
- వాటిని సరిదిద్దకముందే ఏపీకి నోటీసులు జారీ చేయడం కుదరదని స్పష్టీకరణ

2



# ధరూర్‌లో రూ.339.39 కోట్ల వ్యయంతో హ్యామ్ రహదారి అభివృద్ధి పనులు

## శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హంసకలం వార్త : మహబూబ్ నగర్ జిల్లా గద్వాల నియోజకవర్గంలోని ధరూర్‌లో రూ. 339.39 కోట్ల వ్యయంతో హ్యామ్ (హెచ్ఏఎం) విధానంలో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు మంత్రి జూపల్లి కృష్ణారావు,స్థానిక ఎమ్మెల్యే మిగతా2లో

# గల్ఫ్‌లో యుద్ధ జ్వాలలతో ఒక్కసారిగా పెరిగిన క్రూడాయిల్ ధరలు



- అమెరికా-ఇరాన్ ఘర్షణ ఇతర దేశాలకు విస్తరణ
- అంతర్జాతీయ మార్కెట్లో 3 శాతానికి పైగా పెరిగిన చమురు ధరలు
- హర్మూజ్ జలసంధిలో కనిష్ఠ స్థాయికి పడిపోయిన నౌకల రవాణా
- వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందంపై నీలినీడలు

7




# తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

హంసకలం వార్త : తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ 2026 ఫలితాలను సోమవారం మధ్యాహ్నం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ విడుదల చేశారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఆధారంగా ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ https://tgtet.aptonline.in లో చూసుకోవచ్చని తెలిపారు. ఈ ఫలితాల్లో అభ్యర్థుల మార్కులు, అర్హత తదితర వివరాలు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. జూన్ 16వ తేదీ నుంచి 22వ తేదీ మధ్య మొత్తం పది సెషన్లలో ఈ పరీక్షలు జరిగాయి. ఈ ఏడాది టీజీ టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,53,752 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 1,15,028 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 23,623 మంది ఇన్‌సర్వీస్ టీచర్లు, 91,405 మంది ఇతర అభ్యర్థులు ఉన్నారు. మొత్తం పరీక్ష రాసిన వారిలో 50,544 మంది అభ్యర్థులు అర్హత సాధించగా, ఉత్తీర్ణత శాతం 43.94 శాతంగా నమోదైంది. కమ్యూనిటీ వారీగా చూస్తే అభ్యర్థులు 51.03 శాతం అర్హతతో అగ్రస్థానంలో నిలిచారు. మిగతా2లో

# షాబాద్ సామూహిక హత్యల ప్రధాన నిందితుడు రాజ్ కుమార్ మృతి

- -నన్ను బాగా వాడుకుని, తప్పుడు కేసు పెట్టారు...
- -అందుకే చంపుతున్నా!: సెల్ఫీ వీడియోలో రాజ్ కుమార్
- -విషం తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల అనుమానం
- -హత్యలకు ముందు రికార్డ్ చేసిన సంచలన సెల్ఫీ వీడియో భార్యాపిల్లలతో సహా మొత్తం ఆరుగురిని హత్య చేసిన రాజ్ కుమార్



హంసకలం వార్త : తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన రంగారెడ్డి జిల్లా షాబాద్ ఆరు హత్యల కేసులో ప్రధాన నిందితుడు బి. రాజ్ కుమార్ (35) సోమవారం శవమై తేలిన సంగతి తెలిసిందే. 2లో

# మేడిగడ్డపై చర్చకు సిద్ధమా?



- తెలంగాణలోని కాంగ్రెస్ ఒక 'హైబ్రిడ్ కాంగ్రెస్' అని జగదీశ్ రెడ్డి విమర్శ
- కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి దిగజారిందని ఆరోపణ
- మేడిగడ్డపై సూచనలిచ్చిన ఇంజనీర్లను సీఎం బెదిరించారని ఫైర్
- రాష్ట్రంలో నేరాలు 50 శాతం పెరిగాయన్న జగదీశ్ రెడ్డి

2

హంసకలం వార్త
తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి బీజేపీ ఏ విధంగా అన్యాయం చేస్తోందో, కాంగ్రెస్ సైతం అదే బాటలో పయనిస్తోందని ఆరోపించారు.

# ఓటర్ల జాబితా: తల్లిదండ్రుల వివరాలపై ఈసీ కీలక ప్రకటన

- కొత్త ఓటర్ల నమోదుపై స్పష్టతనిచ్చిన ఎన్నికల సంఘం
- నకిలీ ఓట్లను ఏరివేసేందుకే ప్రత్యేక సవరణ ప్రక్రియ అని స్పష్టీకరణ
- కుటుంబాలను అనుసంధానించడమే ప్రధాన లక్ష్యమని వెల్లడి

హంసకలం వార్త :ఓటర్ల జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకునేవారు తమ తల్లిదండ్రుల ఓటరు వివరాలను సమర్పించాలనే నిబంధనపై వస్తున్న ఆరోపణలను భారత మిగతా2లో



## జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేందుకు కీలక చర్యలు చేపట్టామని వ్యాఖ్యానించారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామని సీఎం వ్యాఖ్యానించారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్ స్కూల్లోనే అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ లోపల ఉన్న ప్రాంతంలో మొదటగా వీలైనన్ని తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను పెంచుతున్నామని వివరించారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీలకు వారి జనాభా శాతం కంటే ఎక్కువ అవకాశాలను కల్పిస్తున్నామని సీఎం వెల్లడించారు. రాజకీయాల్లో, ఇతర రంగాల్లో కీలక స్థానాల్లో ఎస్సీలకు అవకాశాలు కల్పించామని వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి

## ‘పార్టీ పేరు మార్చుకున్న చరిత్ర మీకే దక్కింది’..

పార్టీ పెట్టి ఎలక్షన్లు, కలెక్షన్లు చేసిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి రక్తదాహం, ధనదాహం, అధికార దాహం ఉందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇంటికి పరిమితం చేశారన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఎంపీ తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి బలిదానాలకు కారణమైంది బీఆర్ఎస్ అంటూ ఆరోపించారు. పిట్ట కథలు చెప్పి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. కమీషన్లు దండుకోవడం తప్ప ఎకరానికి కూడా కేసీఆర్ నీళ్లు ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. ‘పార్టీ పేరు మార్చుకున్న చరిత్ర మీకే దక్కింది’ అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి సెటైర్ విసిరారు. 2009లో కేటీఆర్ తెలంగాణ ఉద్యమంలోకి వచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులను కేసీఆర్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలూ ఒక్కటే అని.. ఈటల రాజేందర్‌ను ఎంపీగా గెలిపించింది బీఆర్ఎస్ అంటూ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు.

## సింగరేణి అధికారుల సమస్యలపై సత్వరమే సానుకూల నిర్ణయం తీసుకోండి

కోల్ ఇండియా సంస్థల మాదిరిగా సింగరేణి అధికారుల వేతన సవరణ, పర్‌ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ ( పి ఆర్ పి) అమలుకు సంబంధించి అధికార సంఘం నాయకులు చేసిన విజ్ఞప్తులను ప్రాధాన్యంగా పరిగణించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఇటీవల ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చొరవతో తాడిచర్ల-2 బ్లాక్‌కు మైనింగ్ లీజు మంజూరు కావడంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పోషించిన కీలక పాత్రకు కృతజ్ఞతలు తెలుపుతూ సింగరేణి అధికార సంఘం నాయకులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా అధికారులకు సంబంధించిన వివిధ సమస్పలను త్వరగా పరిష్కరించేలా సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని ఆయనను కోరారు. ఈ విజ్ఞప్తులపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం ఉదయం సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ (పర్సనల్ ఽ ఫైనాన్స్) గౌతమ్ పోట్రుతో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం సింగరేణి అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఇంధన భద్రతను అందించడంలో సింగరేణి కార్మికులు, అధికారులు విశేష కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అధికారుల్లో ఎలాంటి అసంతృప్తి నెలకొనకుండా వారి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధికార సంఘం నాయకులతో చర్చించి వారికి భరోసా కల్పించాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఎలాంటి జాప్యం లేకుండా రానున్న రెండు నుంచి మూడు నెలల్లో అధికారుల విజ్ఞప్తులపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, మారుతున్న ప్రపంచీకరణ పరిస్థితులు, పెరుగుతున్న పోటీని దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తి, విక్రయాల్లో సింగరేణి పోటీతత్వాన్ని మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణిని బహుముఖ రంగాల్లో విస్తరించి అంతర్జాతీయ స్థాయి సంస్థగా తీర్చిదిద్దేందుకు అధికారులు కీలక పాత్ర పోషించాలని, ఈ దిశగా అధికార సంఘం నాయకులు కూడా అధికారుల్లో సానుకూల దృక్పథం, కార్యోన్ముఖత పెంపొందించేలా కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు.

**ఉప ముఖ్యమంత్రికి సింగరేణి అధికార సంఘం నాయకుల కృతజ్ఞతలు**

సింగరేణి సుస్థిర భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కొత్త బొగ్గు బ్లాక్‌ల సాధనకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సింగరేణి అధికార సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి తమ సమస్యలను వివరించామని, దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి సత్వరమే పరిష్కరించాలని యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయడంపై వారు ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి అభివృద్ధి, విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి అధికారుల తరఫున సంపూర్ణ మద్దతు అందిస్తూ, సంస్థ పురోగతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.

## ‘సింగరేణి భరోసా యాత్ర’ ప్రారంభించిన తెలంగాణ బీజేపీ

హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తదితర నేతలు ఈ రెండు రోజుల యాత్రకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఖమ్మం జిల్లాకు చేరుకున్న వారికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ యాత్రలో భాగంగా నాలుగు జిల్లాల్లోని సింగరేణి గనుల కార్మికులను కలిసి, సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించనున్నట్లు బీజేపీ నేతలు తెలిపారు. తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయింపు వల్ల సింగరేణి దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి బలం చేకూరుతుందని, దీంతో కార్మికుల్లో విశ్వాసం పెరిగిందని రాంచందర్ రావు పేర్కొన్నారు. యాత్ర ప్రారంభానికి ముందు మాట్లాడిన రాంచందర్ రావు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ సింగరేణిని నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. ఈ కారణంగానే ప్రభుత్వ రంగ సంస్థ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రం సింగరేణిని బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం చరిత్రాత్మక నిర్ణయమని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బొగ్గు బ్లాక్‌లు వేలం ద్వారా కేటాయించాల్సి ఉన్నప్పటికీ, చట్టపరమైన అవకాశాలను పరిశీలించి, న్యాయ సలహా తీసుకున్న అనంతరం మోదీ ప్రత్యేకంగా ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ట్రేడ్ యూనియన్ల విజ్ఞప్తి మేరకు తాను ప్రధానితో చర్చించి ఈ కేటాయింపును సాధించామని చెప్పారు.

## ఓటర్ల జాబితా: తల్లిదండ్రుల వివరాలపై ఈసీ కీలక ప్రకటన

ఓటర్ల జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకునేవారు తమ తల్లిదండ్రుల ఓటరు వివరాలను సమర్పించాలనే నిబంధనపై వస్తున్న ఆరోపణలను భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తోసిపుచ్చింది. ఇది కొత్తగా ప్రవేశపెట్టిన నిబంధనేమీ కాదని, ఓటర్ల జాబితాలో పారదర్శకత, కచ్చితత్వం పెంచేందుకే ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని ఆదివారం స్పష్టం చేసింది. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి తీసుకురావడం, వెరిఫికేషన్ ప్రక్రియను సులభతరం చేయడమే దీని ముఖ్య ఉద్దేశమని ఈసీ తెలిపింది. కొత్త ఓటర్లు ‘ఫామ్-6’ ద్వారా దరఖాస్తు చేసుకునేటప్పుడు, తమ తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యుల పేర్లు గత ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో డిక్లేర్ చేయాల్సి ఉంటుంది. పాత ఓటరు రికార్డులతో కొత్త దరఖాస్తులను అనుసంధానించడం ద్వారా నకిలీ ఓట్లకు సులభంగా అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ విధానాన్ని గతేడాది (2025) జూన్‌లోనే బీహార్‌లో ప్రయోగాత్మకంగా ప్రారంభించినట్లు ఎన్నికల సంఘం వర్గాలు వెల్లడించాయి. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ద్వారా అక్కడ ఏకంగా 47 లక్షల నకిలీ, చెల్లని ఓట్లను తొలగించారు. ఇది ఆ రాష్ట్ర మొత్తం ఓటర్లలో దాదాపు 6 శాతానికి సమానం. బీహార్‌లో విజయవంతం కావడంతో, ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఈ విధానాన్ని విస్తరించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తూ మరణించినవారు, శాశ్వతంగా వలస వెళ్లినవారు, డూప్లికేట్ ఓట్లు ఉన్నవారి వివరాలను సేకరించి జాబితా నుంచి తొలగిస్తున్నారు. ఈ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, రాజ్యాంగబద్ధంగా జరుగుతుందని ఈసీ స్పష్టం చేసింది. అర్హులైన ఏ ఒక్క పౌరుడు ఓటు హక్కును కోల్పోకుండా చూస్తామని హామీ ఇచ్చింది. ఏవైనా పత్రాలు వెంటనే సమర్పించలేకపోయినా, తప్పులను సరిదిద్దుకోవడానికి తగిన సమయం ఇస్తామని అధికారులు తెలిపారు. రాబోయే ఎన్నికల నాటికి అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయడమే తమ లక్ష్యమని ఈసీ విశ్వాసం వ్యక్తం చేసింది.

## మేడిగడ్డ పై చర్చకు సిద్ధమా?

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి బీజేపీ ఏ విధంగా అన్యాయం చేస్తోందో, కాంగ్రెస్ సైతం అదే బాటలో పయనిస్తోందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని ఆయన ‘హైబ్రిడ్ కాంగ్రెస్’గా అభివర్ణించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయ, నీటిపారుదల రంగాలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని జగదీష్ రెడ్డి ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించి, రాష్ట్రాన్ని ధాన్య ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిపారని గుర్తుచేశారు. కానీ, నేడు రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులపై సూచనలు చేసిన రిటైర్డ్ ఇంజనీర్లను జైల్లో పెడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెదిరించడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. నీటి నిల్వలపై అవగాహన లేకుండా వ్యవహరిస్తే భద్రాచలం వంటి ప్రాంతాలకు వరద ముప్పు తప్పదని హెచ్చరించారు. ఈ అంశంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చకు సిద్ధంగా ఉన్నారా? అని జగదీష్ రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో నేరాలు 50 శాతం పెరిగాయని, ప్రభుత్వ వైఫల్యాలపై అసెంబ్లీలో చర్చించే ధైర్యం అధికార పార్టీకి లేదని విమర్శించారు. ఇంజనీర్లపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యల పట్ల డీజీపీ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ పిటిషన్

అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించిన అంశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పోలవరం ప్రాజెక్టు, కృష్ణా నదీ జలాల వినియోగం, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ అంశాలపై దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఈ కేసులో మొత్తం 15 మంది ప్రతివాదులు ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పనులపై తక్షణమే స్టే విధిస్తూ నోటీసులు జారీ చేయాలని కోర్టును తెలంగాణ తరఫు న్యాయవాది కోరారు. అయితే, తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్‌లో తీవ్ర సాంకేతిక లోపాలు ఉన్నాయని ధర్మాసనం గుర్తించింది. వాటిని సరిచేసే వరకు విచారణ చేపట్టలేమని స్పష్టం చేసింది. ప్రాథమిక లోపాలు సరిదిద్దకముందే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయడం గానీ, మధ్యంతర ఉత్తర్వులు (ఇంజెక్షన్/స్టే) ఇవ్వడం గానీ సాధ్యం కాదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ముందుగా పిటిషన్‌లోని లోపాలను సవరించాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ఆ తర్వాతే మిగిలిన అంశాలపై విచారణ చేపడతామని పేర్కొంది. అనంతరం కేసు విచారణను వాయిదా వేసింది.

### తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

జూన్ 16వ తేదీ నుంచి 22వ తేదీ మధ్య మొత్తం పది సెషన్లలో ఈ పరీక్షలు జరిగాయి. ఈ ఏడాది టీజీ టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,53,752 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 1,15,028 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 23,623 మంది ఇన్‌సర్వీస్ టీచర్లు, 91,405 మంది ఇతర అభ్యర్థులు ఉన్నారు. మొత్తం పరీక్ష రాసిన వారిలో 50,544 మంది అభ్యర్థులు అర్హత సాధించగా, ఉత్తీర్ణత శాతం 43.94 శాతంగా నమోదైంది. కమ్యూనిటీ వారీగా చూస్తే ూ అభ్యర్థులు 51.03 శాతం అర్హతతో అగ్రస్థానంలో నిలిచారు. అనంతరం దీజ అభ్యర్థులు 40.36 శాతం, జుభో అభ్యర్థులు 22.43 శాతం, జనరల్ కేటగిరీ అభ్యర్థులు 20.15 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈసారి పరీక్షల్లో మహిళా అభ్యర్థులు పురుషుల కంటే మెరుగైన ఫలితాలు నమోదు చేశారు. పేపర్-×లో పరీక్ష రాసిన నలుగురు ట్రాన్స్‌జెండర్ అభ్యర్థుల్లో ఇద్దరు అర్హత సాధించారు. పేపర్-II (మ్యాథ్స్) విభాగంలో 32,555 మంది మహిళలు హాజరుకాగా 12,495 మంది అర్హత సాధించారు. అదే విభాగంలో 11,567 మంది పురుషులు హాజరుకాగా 5,488 మంది క్వాలిఫై అయ్యారు. ఆరుగురు ట్రాన్స్‌జెండర్ అభ్యర్థుల్లో నలుగురు అర్హత సాధించడం విశేషం. అలాగే పేపర్-II (సోషల్ స్టడీస్) విభాగంలో 23,008 మంది మహిళలు పరీక్ష రాయగా 5,009 మంది అర్హత సాధించారు. మహిళల ఉత్తీర్ణత శాతం అన్ని విభాగాల్లోనూ మెరుగ్గా ఉండటం విశేషం.

### ధరూర్‌లో రూ.339.39 కోట్ల వ్యయంతో హ్యామ్ రహదారి అభివృద్ధి పనులు

మహబూబ్ నగర్ జిల్లా గద్వాల నియోజకవర్గంలోని ధరూర్‌లో రూ.339.39 కోట్ల వ్యయంతో హ్యామ్ (హెచ్ఏఎం) విధానంలో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు మంత్రి జూపల్లి కృష్ణారావు,స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత యాదవ్ తో కలిసి రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణలో అత్యున్నత ప్రమాణాలతో రహదారుల నిర్మాణం చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రతి గ్రామానికి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు,కొత్త రేషన్ కార్డులు అందలేదని విమర్శించిన మంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సన్నబియ్యం పంపిణీ,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, మహిళల ఆర్థిక సాధికారత వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.తెలంగాణ కోసం పోరాడి రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని,రాష్ట్ర అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం మరింత పెరుగుతోందని,రానున్న రోజుల్లో కూడా ప్రజల మద్దతుతో అభివృద్ధి పాలన కొనసాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

### షాబాద్ సామూహిక హత్యల ప్రధాన నిందితుడు రాజ్ కుమార్ మృతి

తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన రంగారెడ్డి జిల్లా షాబాద్ ఆరు హత్యల కేసులో ప్రధాన నిందితుడు బి. రాజ్ కుమార్ (35) సోమవారం శవమై తేలిన సంగతి తెలిసిందే. కొత్తూరు మండలం, పెంజర్ల గ్రామ శివార్లలోని ఓ వెంచర్ వద్ద అతని మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. మృతదేహం వద్ద విషం బాటిల్ లభ్యం కావడంతో, అతను ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనతో ఈ కేసు విషాదాంతంగా ముగిసింది. ఈ కేసు దర్యాప్తులో పోలీసులకు అత్యంత కీలకమైన ఆధారం లభించింది. రాజ్ కుమార్ మృతదేహం వద్ద స్వాధీనం చేసుకున్న అతని మొబైల్ ఫోన్‌లో ఒక సెల్ఫీ వీడియోను గుర్తించారు. హత్యలకు పాల్పడటానికి ఒకరోజు ముందు, అంటే జులై 10వ తేదీ సాయంత్రం 4:55 గంటలకు ఈ వీడియోను రికార్డ్ చేసినట్లు తేలింది. తాను నమ్మిన వాళ్లే తనను మోసం చేశారని, ముఖ్యంగా పోక్సో కేసుకు కారణమైన అమ్మాయి కుటుంబం తనను ఆర్థికంగా నిండా ముంచిందని వీడియోలో రాజ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు. వారు తనను ఆర్థికంగా వాడుకున్నారని ఆరోపించాడు. తన సంపాదనలో సగం వారికే ఇచ్చానని, వారి వల్ల అప్పుల పాలై ఆస్తులు కోల్పోయానని, తన పిల్లల భవిష్యత్తు నాశనమైందని వాపోయాడు. తనపై తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపారని, ఈ ద్రోహానికి ప్రతీకారంగానే ఈ హత్యలకు పాల్పడుతున్నానని పేర్కొన్నాడు. పోక్సో కేసులో ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చిన రాజ్ కుమార్, జులై 10న అర్ధరాత్రి దారుణానికి ఒడిగట్టిన విషయం తెలిసిందే. తనపై పోక్సో కేసు పెట్టిన 17 ఏళ్ల బాలిక, ఆమె తల్లి, నాయనమ్మతో పాటు తన సొంత భార్య, ఇద్దరు కుమారులను కూడా కత్తితో పొడిచి కిరాతకంగా హత్య చేశాడు. షాబాద్ మండలంలో రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఈ ఘటన తర్వాత పరారీలో ఉన్న రాజ్ కుమార్ కోసం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఆధ్వర్యంలో పలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పోలీసులు భారీ గాలింపు చర్యలు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్, జీపీఎస్ సిగ్నళ్ల ఆధారంగా అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. మరోవైపు, ఈ కేసులో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలపై ఓ సబ్-ఇన్‌స్పెక్టర్‌తో పాటు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను కూడా ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ప్రస్తుతం రాజ్ కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# సంపాదకీయం

## మన కాలపు మనస్సాక్షి

మలయాళ కవిత్వాన్ని ఒక విశాల నదిగా ఊహిస్తే, సచ్చిదానందన్ సుదూర మానవ అనుభవాల నుంచి సంద్రాల నుంచి ఆ నదిలో కలిసే ప్రవాహంలా కనిపిస్తాడు. చరిత్రలోని చేదు, ప్రవాసాల ధూళి, అనేక భాషల మాధుర్యం, మానవత్వపు అశాంత స్వప్నాలను వెంట తెచ్చుకునే కవితా ప్రవాహం అది. ఆయన కవిత్వ హృదయంలో మానవ స్వేచ్ఛ పట్ల అచంచలమైన నిబద్ధత ధ్వనిస్తుంది. రాజకీయ, సామాజిక, మత, భాషా, సాంస్కృతికాల్లో ఏ రూపంలో వచ్చిన అణచివేతనైనా ఆయన కవిత్వం ప్రశ్నిస్తుంది, ప్రతిఘటిస్తుంది. అయితే ఆ ప్రతిఘటన కేవలం నినాదంగా ఉండదు. కవిత్వంగా రూపాంతరం చెందుతుంది. మౌన నైతిక శక్తితో, లోతైన మానవీయతతో పాఠకుని మనసు తాకుతుంది. దసచ్చిదానందన్ ఊహాజగత్తులో ప్రకృతిది కేంద్రస్థానం. చెట్లు, నదులు, పక్షులు, వర్షాలు, విత్తనాలు, ఋతువులు ఆయన కవితల్లో అలంకార వస్తువులు కావు. జీవంతో నిండిన రూపాలు. అవి మనుషులతో సంభాషిస్తాయి. వారి విధుల్లో భాగస్వాములవుతాయి. ఆయన కవిత్వంలో ప్రకృతి భూమితో విడిపోయిన మన బంధాన్ని గుర్తుచేసే జీవశక్తి. రవీంద్రనాథ్ ఠాగూర్ మానవ ఆత్మ వికాసంలో అనంతాన్ని అన్వేషించాడు. పాబ్లో నెరూడా సంఘర్షణలో చరిత్రను, ఆకలిలో విప్లవాన్ని కనుగొన్నాడు. ఆక్టావియో పాజ్ భాషా--ఏకాంతాల చిక్కుముడుల్లో దాగి ఉన్న ఆత్మను వెతికాడు. సచ్చిదానందన్ ఈ మూడు సంప్రదాయాలతో సంభాషిస్తూనే తన దైన ప్రత్యేక స్వరం నిలబెట్టుకున్నాడు. సచ్చిదానందన్ కవిత్వ చూపు భూమి వైపు, ఎడారులు దాటుతున్న శరణార్థుల వైపు, కనిపించని భారాలు మోస్తున్న కార్మికుల వైపు, దురాశ ఫలితంగా ముప్పులో ఉన్న అడవుల వైపు, యుద్ధ ఛాయల కింద చిక్కిన పిల్లల వైపు చూస్తుంది. నెరూడాలాగే అన్యాయాల పట్ల కవిత్వం మౌనంగా ఉండకూడదని సచ్చిదానందన్‌కు తెలుసు. అయితే ఆయన మంద్ర స్వరంలోని శక్తిని ఎంచుకుంటాడు. సచ్చిదానందన్ కవిత్వంలో ప్రతిఘటన బిగించిన పిడికిలి కాదు, తెరిచి ఉన్న గాయం. ఆయన అరిచి ఒప్పించడు, నిశ్శబ్దాన్నే మాట్లాడిస్తాడు. సచ్చిదానందన్ కవిత్వ ప్రత్యేకత 'నైతికతను' శ్రద్ధగా మలచడంలో ఉంది. ప్రతి జీవికి వినిపించే హక్కు ఉందన్న భావంతో రాస్తాడు. ఆయన కవితల్లో పక్షులు ప్రకృతి అలంకారాలు కావు, అవి స్వేచ్ఛగల పౌరులు. చాలామంది కవులు ప్రపంచం గురించి రాస్తారు. సచ్చిదానందన్ ప్రపంచాన్ని వింటాడు. అదే ఆయనను ప్రత్యేకంగా నిలబెడుతుంది. నేటి ప్రపంచం ఒక మహా విమానాశ్రయంలా కనిపిస్తే దానినుండి లక్షలాది మంది ప్రయాణిస్తున్నారు. కానీ చాలా కొద్దిమంది మాత్రమే నిజంగా గమ్యాన్ని చేరుకుంటున్నారు. దేశాలు తమ చుట్టూ కంచెలు కట్టుకుంటున్నాయి. మతాలేమో గోడల్ని నిర్మిస్తున్నాయి. మార్కెట్లు ప్రతిదాన్నీ వస్తువుగా మారుస్తున్నాయి. ఈ గందరగోళాల నడుమ సచ్చిదానందన్ కవిత్వం రాజకీయాల సరిహద్దుల్ని దాటి పలకరిస్తుంది పలవరిస్తుంది. కేరళ నుంచి పాలస్తీనాకు, లాటిన్ అమెరికా నుంచి ఆఫ్రికాకు, ఒక గ్రామీణ దారి నుంచి ప్రపంచ సంక్షోభాల వరకూ ప్రయాణిస్తూ మానవ గౌరవం అవిభాజ్యమన్న సందేశాన్ని మోస్తుంది. ఆయన కవితలు బాధకు జాతీయత ఉండదని గుర్తుచేస్తాయి. అందుకే అవి భాషల సరిహద్దులను దాటి ప్రతిధ్వనిస్తాయి. ఆయన కవిత్వమంతటా లోతైన పర్యావరణ చైతన్యం ప్రవహిస్తుంది. ప్రపంచంలో పర్యావరణ విపత్తు ముఖ్యమైన ప్రమాదంగా దేశాలు గుర్తించకముందే ప్రకృతి విధ్వంసమంటే మానవ విధ్వంసమే అని ఆయన గ్రహించాడు. ఆయన కవిత్వంలో ఒక చెట్టు నరికివేత కేవలం పర్యావరణ సంఘటన కాదు. భూమి మనిషి చరిత్రలో ఒక అధ్యాయం చెరిపివేయడమే. ఆ సున్నితత్వమే ఆయన కవిత్వానికి అరుదైన నైతిక స్పృహను స్పర్శను అందిస్తుంది. ఆయన మనిషిని ప్రకృతి నుంచి వేరుగా చూడడు, ప్రకృతిలో భాగంగానే చూస్తాడు. మానవ నాగరికతలో భాగంగా పక్షులు, నదులు, అడవులు, మన చుట్టూ నిశ్శబ్దంగా జీవించే అనేక జీవులతో మనం మరచిపోయిన బంధాన్ని పునరుద్ధరించడంలోనే మనిషి మనుగడ వుందని ఆయన కవితలు సూచిస్తాయి. ఆయన రచనల్లో-- చెట్లు జ్ఞాపకాల భాండాగారాలు. నదులు కాలంలో ప్రవహించే జీవిత చరిత్రలు. స్థానికతకూ విశ్వజనీనతకూ మధ్య, వేర్లకూ వృక్షానికీ మధ్య, సాంస్కృతిక అస్తిత్వానికీ ప్రపంచ చైతన్యానికీ మధ్య నిరంతర సంభాషణ జరిపిన అరుదైన భారతీయ రచయితల్లో ఆయన ఒకరు. ఆయన కవిత్వం-- విభజనలతో నిండిపోతున్న ఈ కాలంలో ఆతిథ్యంగా నిలుస్తుంది, గోడలు కడుతున్న చోట కిటికీలు తెరుస్తుంది, ఎడారులు విస్తరిస్తున్న చోట చెట్లను నాటుతుంది, పంజరాలు పెరుగుతున్న చోట పక్షులను విడుదల చేస్తుంది-- బహుశా ఇదే కె. సచ్చిదానందన్ రచనల శాశ్వత ప్రాసంగికత. గడిచిపోయిన ప్రతి కాలం రాతి, ఉక్కులపై రాతల్ని, స్మారకాలను నిర్మిస్తుంది. కానీ కొద్ది కాలాల్లోని సృజనకారులే సజీవమైన మనస్సాక్షిని సృష్టిస్తారు. తమ భాషకే కాకుండా తమ కాలపు మనస్సాక్షిగా ఎదుగుతారు. అలాంటి అరుదైన మనస్సాక్షులలో కె. సచ్చిదానందన్ ఒకరు. సాహిత్యానికి నిజమైన మాతృభూమి దేశమో భాషో కాదని, మానవ హృదయమేనని నిరంతరం మనకు బోధిస్తున్న కవి సచ్చిదానందన్.

# తెలుగు సాహిత్యంలో బంజారా కథా చైతన్యం!



తెలుగు కథ పరిణామ క్రమాన్ని చారిత్రక భౌతిక వాద దృక్పథంతో పరి శీలిస్తే, అది కేవలం రూప, శిల్పాలకు సంబం ధించిన చరిత్రగా మాత్రమే కనిపించదు. అది అణగా రిన వర్గాలు తమ ప్రాతి నిధ్యాన్ని సాధించుకున్న ఒక సుదీర్ఘ సామాజిక ఘర్షణల చరిత్రగా సాక్షాత్కరిస్తుంది. సమాజంలో ఏ వర్గం ఉత్పత్తి సాధనాల మీద, అధికార కేంద్రాల మీద ఆధిపత్యం చెలాయిస్తుందో, సాహిత్య రంగంలోనూ అదే వర్గం తన భావజాలాన్ని చాలాకాలం పాటు 'ప్రమాణం'గా చెలామణీ చేసింది. తెలుగు కథ ఈ ఆధి పత్యపు పొరలను ఒక్కొక్కటిగా బద్దలు కొట్టుకుంటూ వస్తున్న ప్రగతిశీల ప్రయాణమే నేటి మన సాహిత్య చరిత్ర. ఒకప్పుడు జమీందారులు, అగ్రహారాలకే పరిమితమైన కథా వస్తువు క్రమంగా వ్యవసాయ కూలీలు, కార్మికులు, దళితులు, బహుజనులు, మైనా రిటీలు, స్త్రీల జీవితాల్లోకి ప్రవేశించింది. అయితే, ఈ ప్రజాస్వామికీకరణ ప్రక్రియలో అత్యంత ఆలస్యంగా గొంతును వినిపిస్తున్న సమూహం -- గిరిజన సమాజం. అందులోనూ ముఖ్యంగా తండాలో నివసించే 'బంజారా' సమాజం. ఇతరుల చేత చిత్రించబడిన ఒక వస్తువుగా కాకుండా, తమ చరిత్రను తామే లిఖించుకునే 'కర్త'గా బంజారా జీవితం కథలోకి రావడం తెలుగు సాహిత్య పరిణామంలో ఒక చారిత్రక ఘట్టం. ఈ నేపథ్యంలో 'తండా నుంచి తెలుగు కథ దాకా' జరిగిన ప్రయాణాన్ని ఒక సామాజిక, తాత్విక, అస్తిత్వ కోణం నుంచి విశ్లేషించుకోవాలి. సాహిత్యం అంటే ఏమిటి, దాని ప్రమాణాలు ఎవరు నిర్ణయించారు? అనే ప్రాథమిక ప్రశ్నలు వేసుకుంటే, మన సాహిత్య చరిత్రలో జరిగిన ఒక పెద్ద అన్యాయం అర్థమవుతుంది. అక్షరాస్యత, ముద్రణా యంత్రాలు, పత్రికలు, విశ్వవిద్యాలయాలు ఇవన్నీ కొన్ని నిర్దిష్ట సామాజిక వర్గాల చేతుల్లో ఉండటం వల్ల, 'లిఖితమైనదే సాహిత్యం' అనే ఒక సంకుచితమైన, ఆధిపత్య భావజాలం స్థిరపడిపోయింది. ఫలితంగా వేలాది సంవత్సరాలుగా ప్రకృతితో మమేకమై జీవించిన గిరిజన, సంచార, అర్ధసంచార జాతుల మౌఖిక సాహిత్య సంపద చరిత్ర పుటల్లోకి ఎక్కలేదు. బంజారా తండాల్లో రాత్రి పూట మంట చుట్టూ అల్లబడిన సామూహిక కథనాలు, ఆ జాతి వీరత్వాన్ని చాటే గాథలు, పండుగ పాటలు, పెళ్లి పాటలు, శోక గీతాలు, వ్యవసాయ, పశుపాలన అనుభవాల నుంచి పుట్టిన సామెతలు, పొడుపు కథలు... ఇవన్నీ ఒక అద్భుతమైన సృజనాత్మక సంపద. కానీ 'ముద్రిత సాహిత్యం' అనే అధికారిక గడపను ఇవి దాటలేకపో యాయి. అకడమిక్ వర్గాలు వీటిని జానపద విజ్ఞానంగా, పరిశోధనా వస్తువులుగా చూశాయే తప్ప, సజీవ సాహిత్యంగా అంగీకరించలేదు. కానీ ఆ సంకుచిత దృష్టిని అధిగమించి చూసినప్పుడు బంజారా కథ తెలుగు సాహిత్యం లోకి రాకముందే, బంజారాలకు ఒక గొప్ప సాహిత్య వారసత్వం ఉందన్న చారిత్రక సత్యం మనకు అర్థమవుతుంది. గిరిజన జీవితం తెలుగు కథలో ఇంతకుముందు లేనే లేదా? అంటే ఉంది. కానీ అది ఎలా ఉందన్నది ముఖ్యం. ప్రధాన స్రవంతి రచయితలు గిరిజన జీవితాన్ని చిత్రించినప్పుడు, వారి చూపులో ఒక రకమైన 'రొమాంటిసిజం', లేదా 'ఎక్సోటిక్' భావనలు వ్యక్తమయ్యేవి. కొండలు, సెలయేళ్లు, రంగురంగుల దుస్తులు, గిరిజన నృత్యాలు, అటవీ సౌందర్యం... ఇవే కథా వస్తువులుగా కనిపించేవి. నిజానికి ఇది గిరిజన జీవితాన్ని ఒక పర్యాటక దృశ్యం గానో, లేదా ఒక ప్రదర్శన వస్తువుగానో కుదించివేయడమే. కానీ, ఆ మట్టిలో పుట్టి పెరిగిన ఒక బంజారా రచయిత తన తండా గురించి రాస్తే ఆ కథనంలో నెత్తురు ఉంటుంది, చెమట ఉంటుంది. వర్షం వస్తే కాలు బయటపెట్టలేని బురద దారులు; రోగం వస్తే డాక్టరు దగ్గరకు పోవడానికి పడే ప్రాణ సంకటం; తన కులం పేరూ భాష పేరూ చెప్పి నవ్వే మైదాన ప్రాంతపు వివక్ష; రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం కోసం రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరిగే దీనస్థితి; అప్పుల భారంతో కుంగిపోయే తండ్రి, కూలికి వెళ్లే తల్లి... ఇవి బయటి వ్యక్తికి కనిపించని లోపలి గాయాలు. ఆధునిక బంజారా కథలో ఈ 'స్వీయానుభవ చైతన్యం' బలంగా వ్యక్తమవుతోంది. ఇది కేవలం వస్తువులో వచ్చిన మార్పు కాదు; కథ భాషలో, వాక్య నిర్మాణంలో, పాత్రల చిత్రణలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పు. తెలుగు కథకు 'గ్రామం' ఎంతో కాలంగా ఒక ప్రధాన సామాజిక క్షేత్రం. అగ్రహారం, దళితవాడ, రచ్చబండ, చెరువు కట్ట, పొలం గట్లు -- ఈ భౌగోళిక నిర్మాణమే అనేక సామాజిక ఘర్షణలకు వేదికైంది. అయితే, తండాను మనం గ్రామానికి ఒక చిన్న నమూనాగా చూడలేం. తండా సామాజిక నిర్మాణం, అంతర్గత సంబంధాలు, నాయకత్వ వ్యవస్థ (నాయక్), ఆచార వ్యవ హారాలు, సామూహిక జీవనం పూర్తిగా భిన్నం. నేడు ఆధునిక రాజ్య వ్యవస్థ విస్తరిస్తున్న క్రమంలో, తండాకు రాజ్యానికి మధ్య తీవ్రమైన ఘర్షణ మొదలైంది. ఒకప్పుడు అడవిలో క్రూరమృగాల నుంచి పొంచి ఉన్న ప్రమాదం, నేడు ప్రభుత్వ ఫైళ్ల రూపంలో, అభివృద్ధి ప్రాజెక్టుల రూపంలో వస్తోంది. రోడ్డు ఉందా? కరెంట్ ఉందా? అనే ప్రాథమిక ప్రశ్నల నుంచి, మైనింగ్ పేరుతో, రిజర్వాయర్ల పేరుతో భూసేకరణ నోటీసులు రావడం దాకా తండా ఒక తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. నేటి బంజారా కథలో విలన్ ఒక జమీందారో, ఒక వడ్డీ వ్యాపారో కాదు. అది ఒక జీవో, ఒక సర్వే నంబర్, ఆన్‌లైన్ దరఖాస్తులో వేలిముద్ర పడక పోవడం వల్ల రేషన్ ఆగిపోయిన వ్యవస్థీకృత క్రూరత్వం... ఇవన్నీ విలన్లే! డిజిటల్ ఇండియాలో ఒక వృద్ధురాలు రేషన్ కోసం పడే ఆవేదన నేటి తండా వాస్తవికత. రాజ్యహింసను సామాన్యుడి కోణం నుంచి ప్రశ్నిస్తున్న బంజారా కథలు నయా ఉదారవాద విధానాలపై వేస్తున్న బలమైన దెబ్బలు. మార్క్సిస్టు ఆర్థిక శాస్త్రం భూమిని ప్రధాన ఉత్పత్తి సాధనంగా చెప్తుంది. అయితే గిరిజన సమాజంలో భూమికి కేవలం ఆర్థికపరమైన విలువే కాదు, లోతైన సాంస్కృతిక, తాత్విక విలువ ఉంది. మైదాన ప్రాంతపు మనుషులకు భూమి అంటే కొనగలిగేది, అమ్మగలిగేది, బ్యాంకులో తనఖా పెట్టగలిగేది. కానీ, బంజారాలకు భూమి అంటే ఒక జ్ఞాపకం, ఒక జీవనాధారం. అందుకే గిరిజన కథల్లో 'భూమి కోల్పోవడం' అంటే కేవలం కొన్ని ఎకరాల విస్తీర్ణాన్ని కోల్పోవడం కాదు. ఒక జీవన విధానం, ఒక సామూహిక అస్తిత్వం విచ్ఛిన్నం కావడం. సెజ్‌ల కోసం, ప్రాజెక్టుల కోసం తండాలను ఖాళీ చేయిస్తున్నప్పుడు ప్రభుత్వం పునరావాస కాలనీల్లో రేకుల షెడ్లో ఇళ్లో ఇస్తుంది. కానీ, తండా దేవుళ్ల స్థలాలను, పూర్వీకుల సమాధులను, పశువులు నడిచే దారులను, ప్రకృతితో వారి అనుబంధాన్ని తిరిగి ఇవ్వగలదా? గణాంకాల భాషలో ప్రభు త్వాలు పరిహారం గురించి మాట్లాడతాయి. కానీ, పునరావాస కాలనీలో తొలి రాత్రి నిద్రపట్టక పాత తండా వైపు చూస్తూ కన్నీరు కార్చే వృద్ధురాలి ఆవేదనను సాహిత్యమే నమోదు చేయాలి. బంజారా కథలు నేడు అభివృద్ధి నమూనాల్లోని ఈ డొల్లతనాన్ని తీవ్రంగా నిలదీస్తున్నాయి. అలాగే సాహిత్యంలోనూ, సినిమాల్లోనూ బంజారా స్త్రీ చిత్రణ వక్రీకరణకు గురైంది. ఆమె రంగుల దుస్తులు, అద్దాల కుట్టు పని, చేతులకు ఉండే వెండి, దంతపు గాజులు, నృత్యం... వీటిని ఒక 'కమోడిటీ'గా మార్చి పెట్టుబడిదారీ మార్కెట్ సొమ్ము చేసుకుంది. ఆమె సౌందర్యాన్ని ప్రదర్శించినంతగా, ఆమె శ్రమను ఏ ప్రధాన స్రవంతి సాహిత్యమూ పట్టించుకోలేదు. నిజానికి బంజారా కుటుంబ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక స్త్రీయే. ఉదయం లేచినప్పటి నుంచి ఇంటి పని, పిల్లలు, పశువుల, వ్యవసాయం, వంట చెరకు, తాగునీరు తేవడం, కూలికి వెళ్లడం -- ఇలా నిరంతర శ్రమజీవి ఆమె. అంతేకాదు, ఆమె ఒక సజీవ సాంస్కృతిక గ్రంథం. తండా ఆచారాలు, బంధుత్వాలు, పాటలు అన్నీ ఆమె జ్ఞాపకాల్లోనే నిక్షిప్తమై ఉన్నాయి. ఆధునికీకరణ నేపథ్యంలో బంజారా యువతుల్లో వస్తున్న మార్పులను కూడా మనం గతితార్కిక పద్ధతిలో చూడాలి. కొత్త తరం అమ్మాయికి సంప్ర దాయ పాట తెలియకపోవచ్చు, గిరిజన దుస్తులు ధరించడానికి ఇష్టపడక పోవచ్చు. దీన్ని కేవలం 'సంస్కృతి నాశనంగా' పితృస్వామ్య కోణంలో విమ ర్శించడం సరికాదు. ఆ అమ్మాయి చదువుకోవాలనుకుంటోంది, బాల్య వివా హాన్ని తిరస్కరిస్తోంది, ఉద్యోగం చేయాలనుకుంటోంది. ఒకవైపు తన జాతి సాంస్కృతిక అస్తిత్వాన్ని నిలుపుకోవాలనే తపన, మరోవైపు పితృస్వామ్య కట్టుబాట్ల నుంచి విముక్తి పొందాలనే ఆకాంక్ష.. ఈ రెండు వైరుధ్యాల మధ్య నలిగే బంజారా స్త్రీ జీవితం సంక్లిష్టమైన, శక్తివంతమైన కథా వస్తువు. విద్య అనేది విముక్తికి మార్గం కావాలి. కానీ, బంజారా విద్యార్థులకు విద్యా వ్యవస్థే ఒక పెద్ద సాంస్కృతిక హింసా కేంద్రంగా మారుతోంది. ఇంట్లో తల్లిదండ్రులతో మాట్లాడే 'గోర్ బోలి' (బంజారా భాష) బడిలో ఉండదు. బడిలో ఉండే ప్రామాణిక తెలుగు వారికి అర్థం కాదు. పాఠ్యపుస్తకాల్లో వారి తండా పేరు ఉండదు, వాళ్ళ పండుగలకు సెలవులు ఉండవు, వాళ్ళ చరిత్రకు స్థానం ఉండదు. దీనివల్ల ఆ విద్యార్థిలో తన సంస్కృతి, తన భాష 'తక్కువది' అనే న్యూనతా భావం ఏర్పడుతుంది. బడిలో ఎదురయ్యే ఈ సాంస్కృతిక పరాయీకరణను కథలుగా మలచడం అంటే, విద్యా వ్యవస్థలోని ఆధిపత్య వర్గాల మూలాలను ప్రశ్నించడమే. కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి చేరిన మొదటి తరం బంజారా విద్యావంతుడి పరిస్థితి ఒక సామాజిక విషాదం. అతడు పట్టణంలో పూర్తిగా ఇమడలేడు. తిరిగి తండాలోనూ జీవించలేడు. పట్టణ సౌకర్యాలకు అలవాటు పడి, తండా వెనుకబాటుతనాన్ని చూసి అసహనానికి గురవుతాడు. చదువు తన మూలాల నుంచి తనను దూరం చేసిందా? అనే ఈ తాత్విక, సామాజిక సంఘర్షణ నేటి బంజారా కథల్లో అత్యంత సూక్ష్మంగా వ్యక్తమవుతోంది. తన సమాజాన్ని అర్థం చేసుకోలేని, తన తండాను ప్రేమించలేని అభివృద్ధి ఏ రకమైన అభివృద్ధి? అనే మౌలిక ప్రశ్నను బంజారా రచయితలు లేవనెత్తు తున్నారు. ఇదేగాక, నగరాలకు వలసపోయి గిగ్ కార్మికులుగా శ్రమదోపిడీకి గురవటం, గిరిజన నియోజక వర్గం నుంచి గిరిజన నాయకుడిగా గెలిచినా నిజమైన ప్రాతినిధ్యం దక్కక అగ్రవర్ణాల చేతిలో కీలుబొమ్మగా మిగలటం... ఇలాంటి ఇతివృత్తాలన్నిటికీ ఆధు గిరిజన కథలో చోటు ఉన్నది. కొత్త జీవితం, కొత్త అనుభవం సాహిత్య రంగానికి వచ్చినప్పుడు, దాన్ని పాత మూసలో పోయలేం. మధ్యతరగతి కథల నిర్మాణం, ముగింపుల పద్ధతుల్లో బంజారా జీవితాన్ని ఇరికించడం కృత్రిమంగా ఉంటుంది. గిరిజన కథకు తనదైన ఒక స్వతంత్ర శిల్పం అవసరం. మౌఖిక సంప్రదాయంలోని కథన శైలిని, పాటలను, సామెతలను ఆధునిక కథా శిల్పంలోకి చొప్పించాలి. వ్యక్తిగత గొంతుక కన్నా, సామూహిక గొంతుకను నెరేషన్‌లోకి తెచ్చే ప్రయోగాలు జరగాలి. 'గోర్ బోలి' (బంజారా భాష)ను కేవలం పాత్రలను విచిత్రంగా లేదా హాస్యంగా చూపించే 'లోకల్ కలర్' కోసం కాకుండా, వారి ఆలోచనా ప్రపంచాన్ని, వేదనను ఆవిష్కరించే సహజ భాషగా వాడాలి. అప్పుడే భాషకు ఒక అస్తిత్వ గౌరవం దక్కుతుంది. అదే సమయంలో, గిరిజన కథ అంటే కేవలం దుఃఖం, పేదరికం, ఆకలి మాత్రమే అనే మూస అభిప్రాయం నుంచి బయటపడాలి. తండాలోనూ నవ్వులు, ప్రేమలు, చిలిపితనాలు, పిల్లల ఆటలు, భార్యాభర్తల అలకలు ఉంటాయి. గిరిజనుడిని ఎప్పుడూ ఒక 'బాధితుడి'గా మాత్రమే గాక, పోరాడే, ప్రేమించే, తప్పులు చేసే, గెలిచే ఒక సంపూర్ణ మానవుడిగా చిత్రించినప్పుడే అది జీవన సాహిత్యంగా విరాజిల్లుతుంది. తన మట్టిని కోల్పోతున్న ఒక బంజారా ఆవేదన, లాటిన్ అమెరికాలోని లేదా ఆఫ్రికాలోని నిర్వాసిత ఆదివాసీ ఆవేదనతో మమేకమవుతుంది. తన తండాను, తన అమ్మ భాషను, తాతల జ్ఞాపకాలను నిజాయితీగా చిత్రించగలిగితే అది ప్రపంచ కథ అవుతుంది. వేగంగా మారుతున్న సామాజిక పరిస్థితుల్లో, కనుమరుగవుతున్న తండా సంస్కృతిని, రూపురేఖలు మారుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అక్షరాల్లో భద్రపరచడం నేటి బంజారా కథకుల చారిత్రక బాధ్యత. అవార్డుల కోసం దుఃఖాన్ని ప్రదర్శన వస్తువుగా మార్చే ప్రమాదాలను, అస్తిత్వాన్ని పలుచన చేసుకునే మోసాలను అధిగమించి, తమ మట్టి వాసనలతో, తమ భాషతో, తమ పేర్లతో సగర్వంగా రాస్తున్న కొత్త తరం బంజారా రచయితలకు తెలుగు సాహిత్యం స్వాగతం పలుకుతోంది.

# మల్కాజిగిరి నియోజకవర్గం ఎక్స్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

( జూలై - 13- హంస కలంవార్త )

నీ దూలపల్లి శివాలయంలో కలవడం జరిగింది. రెండ నెలల క్రితం చిన్న లోతుకుంట నివాసి యాక్సిడెంట్ జరిగింది .దాని విషయంలో మైనంపల్లి హనుమంతరావు కి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వారు తక్షణ స్పందించి నిమ్స్ లో ట్రీట్మెంట్ చేసి ఆర్థికంగా వాళ్ళు కుటుంబాన్ని ఆదుకుంటారని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి నాయకులు చిత్రాల సంతోష్ సాగర్, 195వ డివిజన్ అధ్యక్షులు పి.సుదేశ్ చంద్, ప్రధాన కార్యదర్శి మేకలమల్లేష్ యాదవ్, డివిజన్ సీనియర్ నాయకులు ముత్యాలు, ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# మై హోమ్ అవతార్ జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న ఫ్రీ లెఫ్ట్ టర్న్ అండర్‌పాస్‌ను పరిశీలించిన సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్, సన్‌ప్రీత్ సింగ్

( జూలై - 13- హంస కలంవార్త )

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కొనసాగుతున్న మై హోమ్ అవతార్ జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న ఫ్రీ లెఫ్ట్ టర్న్ అండర్‌పాస్‌ను సందర్శించారు. అధికారులు స్థలాన్ని పరిశీలించి, పనులు పూర్తయిన తర్వాత ట్రాఫిక్ సాఫీగా నడిచేలా ఉండేందుకు విలువైన సూచనలు అందించారు సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, వాటి కారణంగా ట్రాఫిక్‌పై పడుతున్న ప్రభావాన్ని సమీక్షించి, ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్‌ను సురక్షితంగా, అంతరాయం లేకుండా మళ్లించేందుకు అవసరమైన ప్రాంతాల్లో బ్యారికేడ్లు, హెచ్చరిక



బోర్డులు, దిశా సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే డైవర్షన్ అమలుకు ముందు ట్రయల్ రన్ నిర్వహించి, లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనులు కొనసాగుతున్న సమయంలో ప్రజలకు ఇబ్బందులు తగ్గేలా ట్రాఫిక్ నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ట్రాఫిక్ పోలీసులు, నిర్మాణ



సంస్థలు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. ఈ పరిశీలనలో డీసీపీ ట్రాఫిక్-I ఎస్. రవికుమార్, అదనపు డీసీపీ ట్రాఫిక్-I టి. హనుమత్ రావు, ట్రాఫిక్ విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ( సార్) ప్రక్రియలో బిఎల్వోలు నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ వేగవంతం చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి బిఎల్ఓ లకు సూచించారు.

( జూలై - 13- హంస కలంవార్త )

సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ వార్డు కార్యాలయంలో జరుగుతున్న సర్ ప్రక్రియను జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బి ఎల్ వో లు ఎన్యు మరేషన్ ఫారాలను ఇవ్వడంలోనూ అదే విధంగా పూరించిన ఫారాలను తీసుకోవడంలోనూ పూర్తి బాధ్యతగా వ్యవహరించాలన్నారు ఫారాలు పూరించడంలో ఓటర్ల సందేహాలను నివృత్తి పరుస్తూ వారికి అవగాహన కల్పించాలన్నారు. సర్ ప్రక్రియను వేగవంతం చేస్తూనే తీసుకున్న ఫారాలను



వెంటవెంటనే డిజిటలైజ్ చేయించాలని బిఎల్ఓ లను ఆదేశించారు. అందుబాటులో లేని ఓటర్ల వివరాలను సూప ర్వైజర్లకు అందించాలని బిఎల్ఓ లను ఆదేశించారు. రోజువారీ టార్గెట్ ను ఏ విధంగా పూర్తి చేయాలో అవసరమైన సలహాలు సూచనలు కలెక్టర్ బిఎల్ఓలకు ఇచ్చారు. అనంతరం కోంపల్లిలో



నిర్వహి స్తున్న ఎన్యుమరేషన్ మరియు డిజిటలైజేషన్ ప్రక్రియలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు ఓటర్ల తో నేరుగా మాట్లాడుతూ వారి సందేహాలను నివృత్తి చేస్తూ ఫారాలను ఏ విధంగా పూరించాలనే అంశంపై అవగాహన కల్పించారు

# సార్ ప్రక్రియ జరుగుతున్న తీరుపై మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్

( జూలై - 13- హంస కలంవార్త )

సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి సార్ ఇంచార్జీ గజ్జెల నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సమయం దగ్గర పడుతున్న తరుణంలో ప్రతి ఓటరును గుర్తించి వారిచేత దరఖాస్తులను పూరించేలా బి ఎల్ ఓ లకు సహకరించాలని పార్టీ కార్యకర్తలకు, బి ఎల్ ఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, తిరుపతి, బి ఎల్ ఓ లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు రాష్ట్ర వ్యాప్త ఉచిత బస్ పాసులు ఇవ్వాలి: టిడబ్ల్యూజేఎఫ్

( జూలై - 13- హంస కలంవార్త )

వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ రాష్ట్ర వ్యాప్త ఉచిత బస్ పాసులు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కూకట్ పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయ ఓఎస్ కు ఆ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అంద జేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఆర్టీసీ సంస్థకు సేవలందిస్తున్న జర్నలిస్టులకు ఉచిత బస్సు పాసులు ఇస్తే నష్టం లేదని తెలిపారు. ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్ళుగా మాయొక్క జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీపై ప్రయాణ సదుపాయం అమలు చేయడం మంచిదే కానీ గత కొంతకాలంగా 1/3 చార్జీలు అంటూనే దాదాపు 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా ఎలాంటి వేతన సౌకర్యం లేని జర్నలిస్టులకు మోయలేని భారమవుతుందని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులకు ఈచార్జీలు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రాష్ట్రంలో అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు



లేకపోయినప్పటికి జర్నలిజం వృత్తినే నమ్ముకొని సమాజ అభివృద్ధి కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉచితంగా బస్సు పాసులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులు స్థానికంగా ప్రభు త్వానికి, ప్రజలకు, ఆర్టీసీ సంస్థకు సేవలంది స్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ కొద్దిమందిగా ఉన్న జర్నలి స్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరంగా ఉందన్నారు. జర్నలిస్టులకు అన్ని అర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు నాగార్జున, షబ్బీర్, చందు, నాగరాజు, రాజులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు

( జూలై - 13- హంస కలంవార్త )



సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వివేకానంద నగర్, కుకట్పల్లి డివిజన్ల నాయకులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ప్రధానంగా ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం పై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత మనపై ఉందని.. ఎప్పటికప్పుడు బి.ఎల్.ఎ, బి.ఎల్.ఓ లకు అందుబాటులో ఉండి ఏదైనా సమస్య ఉంటే వాటిని సరి చేయాలని.. అలాగే ఓటర్ల ఎవరైనా అందుబాటులో లేనప్పుడు వారి సమాచారం సేకరించి తిరిగి మళ్లీ బి.ఎల్.ఎ..బి.ఎల్.ఓ లకు వారి సమాచారం అందించి వారి ఓటును పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని సూచించారు.. ఓటు ప్రతి ఒక్కరి పౌరుహక్కని.. ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.. ఆఫీసర్లు ఇంటికి వచ్చినప్పుడు ఏమైనా సందేహాలు ఉంటే అక్కడికక్కడే తెలుసుకుని వారు ఇచ్చిన దరఖాస్తు నింపి ఇవ్వాలని ఇవన్నీ కూడా దగ్గరుండి చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన సూచించడం జరిగింది...

# జూలై 14న రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలి

-రాఘవేంద్ర, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

( జూలై - 13- హంస కలంవార్త )



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జూలై 14న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న కళాశాలల బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు విద్యాసంస్థలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాఘవేంద్ర కోరారు. రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా రూ.11,000 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యను కొనసాగించలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం, పెండింగ్ బకాయిల విడుదల మరియు విద్యా సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ ఈ కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువత ఈ బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి నాయకుడు బాధ్యతగా వ్యవహరించాలి

-కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్

( జూలై - 13- హంస కలంవార్త )



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సార్) కార్యక్రమంపై కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులతో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డివిజన్‌ల వారీగా బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ వో) పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, ఇంటింటికీ ఓటర్ ఎన్యుమరేషన్ ఫారమ్‌ల పంపిణీ ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ప్రతి అర్హ ఓటరుకు ఫారమ్ అందేలా బ్లాక్, డివిజన్ అధ్యక్షులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. సార్ కార్యక్రమం పూర్తయ్యే వరకు ప్రతి డివిజన్ అధ్యక్షుడు తన పరిధిలోని ప్రతి బూత్‌ను స్వయంగా సందర్శించి, ఓటర్ ఎన్యుమరేషన్ ఫారమ్‌లు ప్రతి ఇంటికి, ప్రతి ఓటరుకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే సంబంధిత ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పనిచేసి సార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి అర్హ ఓటరుకు న్యాయం జరిగేలా కృషి చేయాలని బండి రమేష్ పిలుపునిచ్చారు.

# డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం

( జూలై - 13- హంస కలంవార్త )



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లో నివసించే పి. వేంకటపతి(53) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్థానిక నాయకులను ఆదేశించి బాధిత కుటుంబ సభ్యు లను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. సమ్మారెడ్డి, కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు ఉన్నారు.

## దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

-ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్..



హంసకలం వార్త

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన ప్రజలు గ్రామ జనాభా అధికంగా ఉన్నందున తమ గ్రామానికి రెండవ రేషన్ దుకాణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన అమర్లపూడి వసంత రాణి తాను ఇంటర్ చేశానని, ఖాళీగా ఉన్న ప్రీ ప్రైమరీ ఆయా పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకోగా మెరిట్ లిస్ట్ లో పేరు ఉన్నా కూడా పోస్ట్ రాలేదని, ఆయా పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు తల్లాడ మండలం గొల్లగూడెంకు చెందిన జి. సురేష్ తన కుమారుడు గుండ్ల సాత్విక్ కు వైరా బీసీ మహాత్మ జ్యోతి బాపూలే స్కూల్ నందు సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్సిఓ బీసీ సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన డి.ఉపేంద్ర తనకు బ్లాక్ ఫంగస్ వచ్చి కంటిచూపు పోయిందని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీపీఎం, సదరంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన

-ఎం. నాగరాజు ని కలిసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



హంసకలం వార్త

ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయ మూర్తిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎం. నాగరాజు ని జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మర్యాద పూర్వకంగా కలిసి పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## షాబాద్‌లో ఆరు హత్యలు చేసిన రాజ్‌కుమార్ మృతి

-రంగారెడ్డి జిల్లా ప్రత్యేక ప్రతినిధి



హంసకలం వార్త

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఆరు హత్యలు చేసిన రాజ్ కుమార్(29) మృతి చెందాడు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్లలో అతడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. డయల్ 100కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతుడిని రాజ్‌కుమార్‌గా నిర్ధారించారు. మృతదేహం పక్కన పాయిజన్ బాటిల్‌ను గుర్తించారు. నిందితుడు ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చార్మినార్ ఎసిపి భార్య హేమలత ఆత్మహత్య

-ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య

-రంగారెడ్డి జిల్లా ప్రత్యేక ప్రతినిధి



హంసకలం వార్త

ఛార్మినార్ ఎసిపి భార్య ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అల్వాల్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అల్వాల్ లోని సాయిబాబా నగర్‌లో ఎసిపి చంద్రశేఖర్ తన హేమలతతో(50) కలిసి ఉంటున్నాడు. ఈ దంపతులకు కుమారుడు చంద్రహాస్, కూతురు గీతాంజలి అనే పిల్లలు ఉన్నారు. కుమారుడు తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నాడు. మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో హేమలత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఎసిపి చంద్రశేఖర్ పలుమార్లు ఫోన్ చేయగా ఆమె లిఫ్ట్ చేయకపోవడంతో కుమారుడికి సమాచారం ఇచ్చాడు. కుమారుడు ఇంటికి వెళ్లి చూడగా లోపల నుంచి గడియపెట్టుకొని ఉరేసుకున్నట్టు గుర్తించారు. వాచ్‌మెన్ సాయంతో డోర్లు ఓపెన్ చేసి ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ఆమె మృతి చెందిందని పరీక్షించిన వైద్యులు తెలిపారు. చంద్రహాస్ పోలీసులు ఫిర్యాదు చేశాడు. తన తల్లి గత కొన్ని రోజుల నుంచి కడుపు, వెన్నెముక సంబంధమైన వ్యాధులతో ఇబ్బంది పడుతోందని, దీంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడిందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని సంగీత్ నగర్‌లో సార్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు

( జూలై - 13- హంస కలంవార్త )



కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని సంగీత్ నగర్‌లో బచ్చలి వినోద్ అధ్యక్షతన నిర్వహించిన హెల్ప్ డెస్క్ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, అడ్వకేట్ అక్కల విజిత్ వర్మ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజలకు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజిత్ వర్మ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదైందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని తెలిపారు. పేరు నమోదు, సవరణ, చిరునామా మార్పు, తొలగింపు వంటి అవసరాల కోసం ఎన్యూమరేషన్ ఫారాలను సరైన విధంగా పూర్తి చేసి, అవసరమైన ధృవపత్రాలతో సంబంధిత అధికారులకు గడువులోగా సమర్పించాలని సూచించారు. సార్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడమే లక్ష్యమని పేర్కొంటూ, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా హెల్ప్ డెస్క్‌ను సంప్రదించి అవసరమైన సహాయాన్ని పొందవచ్చని తెలిపారు. “ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి… ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలం.” అనే సందేశంతో ప్రజలందరూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా నింపి సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## యూరియా నిల్వలను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్

-రైతులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలపై ఆరా

-జిల్లాలో యూరియా కొరత లేదన్న కలెక్టర్

-ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి

-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



హంసకలం వార్త

రైతులకు ఎరువుల సరఫరా వ్యవస్థ పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం చారకొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అధికారులు, సిబ్బంది, రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ గోదాములో నిల్వ ఉంచిన ఎరువులను పరిశీలించారు. ముఖ్యంగా యూరియా నిల్వలపై ప్రత్యేక దృష్టి సారించారు. గోదాములో ఉన్న సన్న రకం, దొడ్డు రకం యూరియా బస్తాలను పరిశీలిస్తూ వాటి నిల్వలు, నాణ్యత, పంపిణీ విధానం గురించి వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన విధానంలోనే యూరియా పంపిణీ జరుగుతోందా, అవసరమైన నిల్వలు అందుబాటులో ఉన్నాయా, సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఎదురవుతున్నాయా అనే అంశాలపై సమగ్రంగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. యూరియా కోసం వచ్చిన రైతులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడారు. ఎరువుల పంపిణీ కోసం వినియోగిస్తున్న మొబైల్ యాప్ సక్రమంగా పనిచేస్తుందా, సాంకేతిక సమస్యలు ఏమైనా ఎదురవుతున్నాయా, యూరియా పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు తెలిపిన సమస్యలను ఓపికగా విన్న కలెక్టర్, వాటిని వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పారదర్శకంగా, వేగవంతంగా ఎరువుల పంపిణీ జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.జిల్లాలో ప్రస్తుతం యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన మేరకు సకాలంలో యూరియా అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. ఎరువుల పంపిణీ ప్రక్రియపై వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, ఎక్కడైనా కొరత లేదా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందించడం వ్యవసాయ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు.ప్రస్తుత వానాకాలం లో జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడంతో రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. అధిక నీటి అవసరం ఉండే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రైతులకు సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునే విధంగా సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పిస్తూ, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఏ పంటలు సాగు చేయాలో సలహాలు అందించాలని ఆదేశించారు.అలాగే సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రసాయన ఎరువుల వినియోగాన్ని అవసరమైన మేరకే పరిమితం చేస్తూ, సేంద్రియ ఎరువులు, జీవామృతం, ఘన జీవామృతం వంటి ప్రకృతి ఆధారిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా భూసారాన్ని పరిరక్షించడంతో పాటు సాగు వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చని వివరించారు. సేంద్రియ వ్యవసాయం రైతులకు దీర్ఘకాలికంగా లాభదాయకం గా ఉంటుందని చెప్పారు.ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ సేవలు ప్రతి అర్హుడైన రైతుకు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వెంటనే పరిష్కరించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.

## తెలంగాణఉద్యమకారుల, బ్రాహ్మణ ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం

-ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక ఆవిర్భావం

-రంగారెడ్డి జిల్లా ప్రత్యేక ప్రతినిధి




హంసకలం వార్త

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రత్యక్షంగా ఉద్యమించిన బ్రాహ్మణ ఉద్యమకారులు, వివిధ బ్రా హ్మణ సంఘాల నాయకులు, మేధావులు, విద్యావం తులు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి పాల్గొని ఉస్మానియావిశ్వవిద్యాలయంలో తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదికను ఆవిష్కరించి తొలి రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ ప్రేరణాదాత మాజీఎమ్మెల్సీ చుక్కా రామయ్య ఆశీస్సులు అందుకున్నారు. సమావేశంలో తెలంగాణ ఉద్యమంలో బ్రాహ్మణుల పాత్రను చరిత్ర లో చిరస్థాయిగా నిలపడంతో పాటు, బమ్మెర పోతన, వట్టికోట ఆళ్వారుస్వామి, బూర్గుల రామకృష్ణారావు, సర్దార్ జమలాపురం కేశవరావు, పి.వి. నరసింహా రావు, దేవులపల్లి వెంకటేశ్వ రరావు, అక్కిరాజు వాసుదేవరావు, కాంచనపల్లి చిన్న వెంకట్ రామారా వు, కాళోజి, దాశరథి చకిలం శ్రీనివాసరావు వంటి మహనీయుల స్ఫూర్తితో తెలంగాణ సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఏకగ్రీవంగా తీర్మానిం చారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరులకు ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ బ్రాహ్మణుల ఆత్మగౌరవం, అస్తిత్వం మరియు సముచి త ప్రాతినిధ్యాన్ని పరిరక్షించాలని వేదిక ప్రభుత్వాన్ని కోరింది. ముఖ్యంగా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నియామకాలలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నవారికి, రాష్ట్ర నిర్మాణంలో సేవలందించిన బ్రా హ్మణ సంఘాల ప్రతినిధులకు, మహిళలకు మరియు అన్ని పాత జిల్లాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పిం చాలని డిమాండ్ చేసింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకా రం అందిస్తూ, బ్రాహ్మణుల సంక్షేమంతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి బాధ్యతా యుతంగా పనిచేస్తామని వేదిక స్పష్టం చేసింది.ఈ వేదిక ఎవరికీ వ్యతిరేకం కాదని, తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని గౌరవించే ప్రతి ఒక్కరితో కలిసి ముందుకు సాగుతుందని, తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసే చర్యలను మాత్రం ప్రజాస్వామ్య పద్ధతుల్లో గట్టిగా వ్యతిరేకిస్తామని సమా వేశం ఏకగ్రీవంగా ప్రకటించింది. కార్యక్రమం తదుపరి తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్నవారు డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ, పోచంపల్లి రమణారావు, అక్కినేపల్లి వేణుగోపాలరావు, డాక్టర్ వింజమూరు సుధాకర్, బి నీలకంఠం, ఆవు నూరి రమణారావు కొండపాక రామ్మూర్తి నారపరాజు రజనీరావు, కోట్రా సతీష్ శర్మ, చెన్నూరి లక్ష్మీనరసింహారావు, దేవులపల్లి రంగారావు, ఊరే ప్రసాదరావు,గూడ రాజేశ్వ రరావు, గంప రామ శర్మ, గూడ జయరాం, సంబరాజు రూప, చకిలం నరసింహారావు, ఎస్ మహేష్ శర్మ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన బ్రాహ్మణ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల ఆరోగ్య భద్రత ప్రభుత్వ లక్ష్యం

**-వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్**

హంసకలం వార్త



ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు నులుపురుగులు నివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల ఆరోగ్య భద్రత ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా విద్యార్థుల ఆరోగ్య భద్రత కోసం నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. విద్యార్థులు చదువు తోపాటు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని అన్నారు పేద విద్యార్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మండల కేంద్రాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, కాంగ్రెస్ పార్టీ జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కాపా మురలీకృష్ణ,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ జైపాల్,ధర్నా రాజశేఖర్, వార్డు కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణికి 'తాడిచెర్ల'.. నలుదిశలా హర్షాతిరేకాలు

**-ఖమ్మం జిల్లాలో కదం తొక్కిన కాషాయ శ్రేణులు...**

**-బీజేపీ అగ్రనేతలకు అడుగడుగునా బ్రహ్మరథం...**

హంసకలం వార్త



దక్షిణ భారతదేశానికి వెలుగులు పంచే సింగరేణి కాలరీస్ సంస్థకు తాడిచెర్ల బొగ్గు గనిని కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సింగరేణి కార్మికుల పక్షాన నిలిచి, బొగ్గు గనిని కేటాయించిన ఈ శుభ పరిణామం అనంతరం తొలిసారిగా ఖమ్మం గడ్డపై అడుగుపెట్టిన భారతీయ జనతా పార్టీ అగ్రనేతలకు జిల్లా ప్రజానీకం, పార్టీ శ్రేణులు అడుగడుగునా నీరాజనాలు పట్టారు. సోమవారం జిల్లాలో పర్యటించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు, ఎంపీ డీకే అరుణ, ఎంఎల్ఏ ఏలేటి మహేశ్వర్ రెడ్డి తదితర హేమాహేమీలకు జిల్లా వ్యాప్తంగా అపూర్వ, ఘన స్వాగతం లభించింది. నాయకుల రాకతో కూసుమంచి మండలం నాయకునిగూడెం టోల్ ప్లాజా వద్ద పండుగ వాతావరణం నెలకొంది. భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులు అగ్రనేతలకు ఘనంగా స్వాగతం పలికారు. పూల మాలలు,శాలువాలతో వారిని సత్కరించి తమ అపారమైన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అల్పాహార విందులో నేతలు, కార్యకర్తలు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఉత్సాహంగా గడిపారు. అక్కడి నుంచి భారీ కాన్వాయ్‌తో ముందుకు సాగిన అగ్రనేతలకు ఖమ్మం నగర లో పార్టీ అభిమానులు పూల వర్షం కురిపించి బ్రహ్మరథం పట్టారు. అక్కడినుండి వైరా చేరుకున్న నేతలకు డప్పుల దరువులు, కోలాటాల నడుమ సాంప్రదాయబద్ధంగా సాదర స్వాగతం లభించింది. తల్లాడలో అయితే నాయకుల రాకను పురస్కరించుకుని పార్టీ శ్రేణులు భారీ ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు అంబరాన్నంటేలా చేశారు. పూలమాలలతో నేతలను ముంచెత్తారు. అగ్రనేతల రాకతో అడుగడుగునా కనిపించిన ఈ ఉత్సాహం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బీజేపీ శ్రేణుల్లో సరికొత్త జోష్‌ను నింపింది.పండుగలా సాగిన ఈ స్వాగత కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ ముల్కం కొమరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, రాష్ట్ర కార్యదర్శి బద్ద మహిపాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథరావు, అంజి రెడ్డి, విశేషంగా పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర సీనియర్ నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు వాకధాని పుల్లారావు యాదవ్, నంబూరి రామలింగేశ్వరరావు, సన్నీ ఉదయ ప్రతాప్, గల్లా సత్యనారాయణ, గోంగూర వెంకటేశ్వరరావు, రుద్ర ప్రదీప్, నంబూరి రామలింగేశ్వర రావు, గుత్తా వెంకటేశ్వర్లు, దొంగలు సత్యనారాయణ, మండడపు సుబ్బారావు, నున్న రవికుమార్, గెంటేల విద్యా సాగర్, వీరవెల్లి రాజేష్, ఇవి రమేష్, నాయుడు రాఘవరావు, మేకల నాగేందర్,బండారు నరేష్ రవి రాథోడ్, నకిరకంటి వీరభద్రం, వీరంరాజు, కందుల శ్రీకృష్ణ, మంద సరస్వతి, విజయ రెడ్డి శ్రీలక్ష్మి,తదితర ముఖ్య నేతలు, వేలాది మంది కార్యకర్తలు ఈ మహా స్వాగత వేడుకలో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలి





**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

హంసకలం వార్త

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూరు మండలం తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్ తాను ఏజెన్సీ ప్రాంతంలో నివాసం ఉంటున్నానని, ఇంటి నెంబర్ మార్పు కొరకు అనుసరించవలసిన విధానాన్ని తెలుపాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చీకటి కిషోర్ కుమార్ గౌడ్ గ్రామంలో గ్రామపంచాయతీ మురుగు కాలువపై నిర్మించిన అక్రమ కట్టడాన్ని తొలగించడంపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూర్ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన నిట్టూరి మధుకర్ తన తాతకు చెందిన ఆస్తిని తనకు తెలియకుండా పట్టా మార్పిడికి ప్రయత్నాలు చేస్తున్నారని,నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం చిర్రకుంట గ్రామ రైతులు తమ పొలాలకు వెళ్లే ప్రభుత్వ దారిని కబ్జా నుండి కాపాడి పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 52 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం గత వరద పరిస్థితులలో జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో వరద నీటికి కొట్టుకుపోయి మృతి చెందిన గొర్రెలకు సంబంధించి గొర్రెల యజమాని పొనవేని రాజబాబు కు 1 లక్ష 25 వేల రూపాయల నష్టపరిహారం చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 5 కిలోల గంజాయి పట్టివేత

హంసకలం వార్త



నిజామాబాద్ ఎక్సైజ్ బృందం సంబల్పూర్ టు నాందేడ్ వెళ్తున్న నాగవల్లి ఎక్స్ప్రెస్ రైల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్న బీహార్ కు చెందిన అఖిల్ ఆలం, మహమ్మద్ చాంద్ లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 5.1 కిలోల గంజాయి మరియు రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరు పరచారు. ఇట్టి తనిఖీలలో భాగంగా ప్రోహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఏ. గంగాధర్, మల్లేష్ ట్రైనీ ఏ ఈ ఎస్ గాయత్రి మరియు కానిస్టేబుల్స్ దేవేందర్, శైలేష్, గౌతమ్ పాల్గొన్నారు.

## సమగ్ర ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల జిల్లా స్థాయి శిక్షణను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య



హంసకలం వార్త

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలంటే ఉపాధ్యాయులు నిరంతరం తమ బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ విద్యార్థి కేంద్రిత బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి. చంద్రయ్య అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఓల్డ్ మంచిర్యాలలో నిర్వహిస్తున్న మూడు రోజుల సమగ్ర ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని బెల్లంపల్లి మండల విద్యాధికారి (ఎంఈఓ), ప్రాజెక్టు కోఆర్డినేటర్లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొంటున్న ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడుతూ శిక్షణలో బోధిస్తున్న అంశాలు, అభ్యాస బోధన విధానాలు,తరగతి గదిలో వాటి అమలు, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలకు చేపట్టాల్సిన చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, నైపుణ్యాలను పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల్లో చదవడం,రాయడం, గణిత నైపుణ్యాలతో పాటు విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకతను పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం శిక్షణ నిర్వహణ,హాజరు, శిక్షణా సామగ్రి,తరగతి నిర్వహణను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. శిక్షణ కార్యక్రమాలు లక్ష్యోద్దేశ్యాలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించబడేలా చర్యలు తీసుకోవాలని, శిక్షణ అనంతరం బోధనా విధానాల అమలును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల విద్యాధికారి (ఎంఈఓ)ప్రాజెక్టు కోఆర్డినేటర్లు, మాస్టర్ ట్రైనర్లు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 15 రోజుల్లో అర్హులందరికీ అక్రిడిటేషన్‌లు

**-టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై ఖమ్మం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర స్పందన..**

**-ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, రాష్ట్రస్థాయి బస్ పాస్ లు, ఇతర సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా...**

**-జర్నలిస్టుల సమస్యలపై కలెక్టరేట్ ఎదుట టీడబ్ల్యూజేఎఫ్ భారీ ఆందోళన..**

**-15న హైదరాబాద్ సమాచార భవన్ ఎదుట ఆందోళనకు తరలి రావాలి**

**-టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి**

హంసకలం వార్త



పెండింగ్ లో ఉన్న అక్రిడిటేషన్ లు 15 రోజుల్లో ఇస్తామని టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర హామీ ఇచ్చారు. ఈ మేరకు జిల్లా సమాచారశాఖ అధికారికి ఆదేశాలు జారీచేశారు. ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఇతర జర్నలిస్టు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ – 2843) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ముందు సోమవారం వందమందికి పైగా జర్నలిస్టులు గంటసేపు భారీ ఆందోళన నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం ఆగదుటీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి జర్నలిస్టుల సమస్యలన్నీ పరిష్కరించే వరకూ పోరాటం నిర్వహిస్తామని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి లు తెలిపారు. 15న హైదరాబాద్ లోని సమాచార శాఖ కమిషనరేట్ వద్ద నిర్వహించే ఆందోళనకు ఖమ్మం జిల్లా జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ప్రభుత్వం ఏర్పాటులోనూ, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలులోనూ జర్నలిస్టులు క్రియాశీలకంగా పని చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పనితీరుకు తగ్గట్టుగా రాత్రనకా, పగలనకా నిరంతరాయంగా పనిచేస్తున్న జర్నలిస్టులు నేడు చాలీచాలని వేతనాలతో.. ఆర్థిక ఇబ్బందుల నడుమ కిరాయి ఇండ్లలో జీవనం కొనసాగిస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వాలు హామీలు ఇస్తున్నాయే తప్ప.. ఆచరణలో పెట్టడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకూ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతోపాటు రైల్వే పాసులను పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టులకు సరిపడా అక్రిడిటేషన్ల ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం వివిధ సర్టిఫికెట్ల పేరుతో రకరకాల కొర్రీలు పెట్టుతుండడం వల్ల పనిచేస్తున్న అనేకమంది జర్నలిస్టులు అక్రిడిటేషన్ లు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రాలు, నియోజకవర్గం, మున్సిపల్ సెంటర్లలో పని చేస్తున్న రిపోర్టర్లందరికీ అక్రిడిటేషన్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు దువ్వాసాగర్, సహాయ కార్యదర్శి కొత్త యాకేష్, టీబీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుకొండ రవికిరణ్, సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, స్టేట్, జిల్లా కమిటీ సభ్యులు చీనేని బాలకృష్ణ, సంతోష్ చక్రవర్తి, నలుబోల మధుశ్రీ, షేక్ జానీపాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కొరకొప్పుల రాంబాబు, గణేష్, గంగాధర్, నాగిరెడ్డి, అంజయ్య, బంకా వెంకటేశ్వర్లు, నాయకులు యాస లక్ష్మారెడ్డి, బండి కుమార్, పత్తి శ్రీనివాస్, అంజద్, శరత్, అర్షద్, గోపీ కృష్ణ, అశోక్ రెడ్డి, వీసారపు అంజయ్య, ఉపేందర్, కె.కిరణ్, గోపీ, షకీల్, సునీత, నాగలక్ష్మి, చంద్రశేఖర్, ధనాలకోట రవికుమార్, జావీద్, వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్



## రుతుపవనాలు ముఖం చాటేశాయా? తెలుగు రాష్ట్రాల్లో 40 డిగ్రీలు దాటుతున్న ఎండలు..

చైనాలోని బావి తుఫాన్ ప్రభావంతో భారత రుతుపవనాలపై ప్రతికూల ప్రభావం పడుతున్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. రుతుపవన గాలులు దక్షిణ చైనా సముద్రం వైపు మళ్లడంతో భారత్‌కు తేమగాలుల రాక తగ్గి, బంగాళాఖాతంలో అల్పపీడనాల ఏర్పాటుకు ఆటంకం కలుగుతోంది. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలు తగ్గి ఎండల తీవ్రత పెరిగింది. ఏపీలో ఇప్పటివరకు 25 శాతం వర్షపాతం లోటు నమోదవగా, పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయిజులై 13: చైనాలోని బావి తుఫాన్ ప్రభావం.. భారత రుతుపవనాలపై తీవ్ర ప్రభావంగా పడనుంది. రుతుపవన గాలులు దక్షిణ చైనా సముద్రం వైపు మళ్లినట్లు వాతావరణ నిపుణుల అంచనా వేస్తున్నారు. భారత్ వైపు తేమగాలుల రాక తగ్గడంతో.. బంగాళాఖాతంలో అల్పపీడనాల ఏర్పాటుకు ఆటంకం కలుగుతుంది. ఈ నెల 16 లేదా 17న ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వర్షాలు లేకపోవడంతో ఏపీలో పలు జిల్లాలలో ఎండలు మళ్లీ మండుతున్నాయి. పలు ప్రాంతాల్లో వాతావరణం రెండో వేసవిని తలపిస్తున్నాయి. నిన్న తిరుపతిలో 41 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. కోస్తా జిల్లాల్లో ఎండలతోపాటు వడగాడ్పులు఼ తారెత్తిస్తున్నాయి. మరో రెండు మూడు రోజులు ఇదే పరిస్థితి నెలకొనే అవకాశం ఉందని వాతావరణ అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 25 శాతం వర్షపాతం లోటు నమోదైందితెలంగణలోనూ ఇదే పరిస్థితి..

## గల్ఫ్‌లో యుద్ధ జ్వాలలతో ఒక్కసారిగా పెరిగిన క్రూడాయిల్ ధరలు



అమెరికా, ఇరాన్ మధ్య రాజుకున్న నిప్పు గల్ఫ్ ప్రాంతమంతా విస్తరిస్తోంది. ఇరాన్ తన సైనిక చర్యలను ఖతార్, యూఏఈ వంటి దేశాలకు కూడా విస్తరించడంతో అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీని తక్షణ ప్రభావం చమురు మార్కెట్‌పై పడింది. సోమవారం ట్రేడింగ్‌లో ముడిచమురు ధరలు ఒక్కసారిగా 3 శాతానికి పైగా పెరిగాయి. హర్మూజ్ జలసంధి గుండా ఇంధన సరఫరాకు అంతరాయం కలుగుతుందనే భయాలు మళ్లీ బలపడటమే ఇందుకు ప్రధాన కారణం.

అంతర్జాతీయ మార్కెట్లో సోమవారం ఉదయం ట్రేడింగ్‌లో బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ ధర 3.24 శాతం (2.46 డాలర్లు) పెరిగి బ్యారెల్‌కు 78.47 డాలర్లకు చేరింది. అదేవిధంగా, యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) క్రూడ్ కూడా 3.30 శాతం (2.36 డాలర్లు) లాభపడి బ్యారెల్‌కు 73.77 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది.

### హర్మూజ్ జలసంధిలో స్తంభించిన రవాణా

ప్రపంచ చమురు రవాణాలో ఐదో వంతు, ముఖ్యంగా ముడిచమురు, ద్రవీకృత సహజవాయువు (ఎల్ఎన్‌జీ) ఎగుమతులకు హర్మూజ్ జలసంధి అత్యంత కీలకమైనది. అనుమతి లేని నౌకపై దాడి చేశామని, ఈ జలమార్గాన్ని మూసివేస్తున్నామని ఇరాన్ ప్రకటించింది. మరోవైపు, వాణిజ్య నౌకల రాకపోకల కోసం జలసంధి తెరిచే ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అయితే, షిప్-ట్రాకింగ్ డేటా సంస్థ 'కెప్లర్' నివేదిక ప్రకారం, ఆదివారం కేవలం ఆరు నౌకలు మాత్రమే ఈ మార్గంలో ప్రయాణించాయి. ఇది గత ఐదు వారాల్లో అత్యంత కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం.

### ప్రశ్నార్థకంగా శాంతి ఒప్పందం

ఈ కొత్త ఘర్షణలతో గత నెల వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య కుదిరిన తాత్కాలిక శాంతి ఒప్పందం భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. 60 రోజుల పాటు శాంతి చర్చలు జరిపి, హర్మూజ్ జలసంధిలో రవాణాను పునరుద్ధరించాలనే లక్ష్యంతో ఈ ఒప్పందం జరిగింది. కానీ తాజా పరిణామాలతో ఆ ప్రయత్నాలకు గండిపడినట్లయింది.

ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ ప్రకారం జూన్‌లో ప్రపంచ చమురు సరఫరా కొంత పెరిగినప్పటికీ, యుద్ధానికి ముందున్న సాధారణ స్థాయి కంటే రోజుకు 9.4 మిలియన్ బ్యారెళ్లు తక్కువగానే ఉంది. ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సంక్షోభం ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదని, ఇంధన సరఫరా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడొచ్చని మార్కెట్ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రెనో ట్రైబర్‌పై రూ.60,000 వరకు డిస్కౌంట్



రెనో ఇండియా తన ట్రైబర్ ఎంపీవీపై ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించింది. పరిమిత కాలానికి అందుబాటులో ఉండే ఈ ఆఫర్లలో భాగంగా, జులై నెలలో గరిష్ఠంగా రూ.60 వేల వరకు ప్రయోజనాలు పొందే అవకాశం కల్పించింది. అయితే రాష్ట్రం, వేరియంట్, మోడల్ ఇయర్, వినియోగదారుడి అర్హతను బట్టి డిస్కౌంట్ మొత్తం మారుతుందని కంపెనీ తెలిపింది. రెనో అధికారిక వివరాల ప్రకారం.. కేరళలో ట్రైబర్‌పై రూ.60 వేల వరకు, గుజరాత్‌లో రూ.45 వేల వరకు ప్రయోజనాలు లభిస్తాయి. ఇతర చాలా రాష్ట్రాల్లో గరిష్ఠంగా రూ.30 వేల వరకు ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్యాకేజీలో క్యాష్ డిస్కౌంట్‌తో పాటు ఎక్స్ఛేంజ్ బోనస్, స్క్రాపేజ్ బెనిఫిట్, లాయల్టీ, రిఫరల్, కార్పొరేట్ డిస్కౌంట్లు కూడా ఉండొచ్చు. రెనో ట్రైబర్ ధర ఎక్స్‌షోరూమ్‌లో రూ.5.81 లక్షల నుంచి రూ.8.48 లక్షల వరకు ఉంది. ఏడు సీట్ల సదుపాయం ఉండి, అత్యంత అందుబాటు ధరల్లో వస్తున్న బాగా చవక ఎంపీవీల్లో ఇదొకటి. ఇందులో 1.0 లీటర్, మూడు సిలిండర్ల పెట్రోల్ ఇంజిన్ ఉండగా, 5-స్పీడ్ మాన్యువల్ లేదా ఏఎంటీ గేర్‌బాక్స్ ఆప్షన్స్ లభిస్తాయి. మాన్యువల్ వేరియంట్‌కు లీటర్‌కు 20 కిలోమీటర్ల వరకు, ఏఎంటీ వేరియంట్‌కు 17 కిలోమీటర్ల వరకు మైలేజ్ ఉందని కంపెనీ పేర్కొంది. వేరియంట్‌ను బట్టి ట్రైబర్‌లో 8 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, రియర్ ఏసీ వెంట్స్, పుష్ బటన్ స్టార్ట్, కీలెస్ ఎంట్రీ వంటి ఫీచర్లు ఉన్నాయి. భద్రత పరంగా ఆరు ఎయిర్‌బ్యాగులు, ఏబీఎస్, ఈబీడీ, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్, హిల్ స్టార్ట్ అసిస్ట్, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్, రివర్స్ కెమెరా వంటి ఫీచర్లను కూడా అందిస్తోంది.

## లార్డ్స్‌లో అద్భుత విజయం-చరిత్ర సృష్టించిన భారత మహిళా జట్టు




ఇంటర్నెట్ డెస్క్:

భారత మహిళలు అద్భుతం చేశారు. ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో తొలిసారిగా ఆడిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో ఘన విజయం సాధించారు. ఆతిథ్య ఇంగ్లండ్‌ను మట్టికరిపించి చరిత్ర సృష్టించారు. 'హోం ఆఫ్ క్రికెట్'గా పిలిచే లార్డ్స్‌లో భారత మహిళా జట్టు.. ఇంగ్లండ్‌పై పూర్తి ఆధిపత్యం చూపించింది. ఏకంగా 270 పరుగుల భారీ తేడాతో ఇంగ్లండ్‌పై టీమిండియా చరిత్రాత్మక విజయం సాధించింది. 457 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఇంగ్లండ్.. 186 రన్స్‌కే ఆలౌటైంది. అమీ జోన్స్ (54), సోఫీ ఎకిల్‌స్టోన్ (50) హాఫ్ సెంచరీలు చేశారు. భారత బౌలర్లలో స్నేహ్ రాణా 4 వికెట్లు పడగొట్టింది. సయాలి, క్రాంతి గౌడ్, దీప్తి శర్మ తలో 2 వికెట్లు తీశారు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు శుభారంభమే దక్కింది. స్మృతి మంధాన(83), హర్మన్ ప్రీత్ కౌర్(58), దీప్తి శర్మ(57) హాఫ్ సెంచరీలు చేయడంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 285 పరుగుల స్కోర్ చేయగలిగింది. లార్డ్స్ మైదానంలో హాఫ్ సెంచరీ చేసిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా స్మృతి చరిత్ర సృష్టించింది. తొలి ఇన్నింగ్స్‌లో సోఫీ ఎకిల్‌స్టన్ 3, లారెన్ ఫిలర్, ఇస్సీ వాంగ్, మ్యాడీ తలో 2 వికెట్లు, లారెన్ బెల్ ఒక వికెట్ పడగొట్టారు. ఛేదనకు దిగిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 170 పరుగులకే కుప్పకూలింది. అమీ జోన్స్(52) మినహా ఇతర బ్యాటర్లు ఎవరూ రాణించలేదు. భారత బౌలర్లలో క్రాంతి గౌడ్ 5 వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకుంది. సయాలీ , స్నేహ్ రాణా తలో 2 వికెట్లు, దీప్తి శర్మ ఒక వికెట్ పడగొట్టారు. భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్.. 341 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. యాస్తికా భాటియా(113) సెంచరీతో చెలరేగింది. లార్డ్స్‌లో సెంచరీ చేసిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. ఇంగ్లండ్ బౌలర్లలో సోఫీ 5, లారెన్ బెల్ 2 వికెట్లు పడగొట్టారు. 457 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఇంగ్లండ్.. 186 రన్స్‌కే కుప్పకూలింది. లార్డ్స్‌లో తొలి సెంచరీ చేసిన యాస్తికా, 5 వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకున్న క్రాంతి గౌడ్.. 'ఆనర్స్ బోర్డు'లో తమ పేర్లను లిఖించుకున్నారు. అయితే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును క్రాంతి గౌడ్ దక్కించుకుంది.

## సీఎస్కే తదుపరి హెడ్ కోచ్‌గా హేమంగ్ బదాని?




ఇంటర్నెట్ డెస్క్:

చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో పలు కీలక మార్పులకు ఫ్రాంచైజీ సిద్ధమవుతోంది. సీఎస్కే తదుపరి హెడ్ కోచ్ కోసం ఫ్రాంచైజీ అన్వేషణ మొదలుపెట్టింది. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్, ప్రస్తుత ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్‌గా ఉన్న హేమంగ్ బదానిని ప్రధాన కోచ్‌గా నియమించుకునేందుకు సీఎస్కే ఫ్రాంచైజీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే 18 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణానికి వీడ్కోలు పలుకుతూ.. ఇప్పటి వరకు కోచ్‌గా ఉన్న స్టీఫెన్ ఫ్లెమింగ్ ఫ్రాంచైజీని వీడిన సంగతి తెలిసిందే.సీఎస్కే కీలక యాజమాన్య సభ్యులు ప్రస్తుతం అమెరికాలోని డల్లాస్‌లో ఉండి గత సీజన్ల ప్రదర్శనపై సమీక్ష చేస్తున్నారని, భవిష్యత్ ప్రణాళికలపై చర్చిస్తున్నారని సమాచారం. ఫ్లెమింగ్ స్థానంలో కొత్త హెడ్ కోచ్‌ను నియమించడంతో పాటు మొత్తం కోచింగ్ సిబ్బందిని మార్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 40 వన్డేలు, నాలుగు టెస్టుల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన హేమంగ్ బదాని ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్ కోచింగ్ బృందంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. సీఎస్కే కొత్త ప్రణాళికలకు అతడు సరైన ఎంపిక కావచ్చని ఫ్రాంచైజీ వర్గాలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. 2008 ఐపీఎల్ తొలి సీజన్‌లో ప్లేయర్‌గా సీఎస్కేలో చేరిన ఫ్లెమింగ్.. 2009లో హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేప ట్టాడు. అప్పటి కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనితో కలిసి చెన్నై జట్టుకు చిరస్మరణీయ విజయాలు అందించాడు. ఫ్లెమింగ్ మార్గదర్శకత్వం లో సీఎస్కే ఐదు ఐపీఎల్ టైటిళ్లు, రెండు ఛాంపియన్స్ లీగ్ టీ20 ట్రోఫీలు గెలుచు కుంది. రికార్డు స్థాయిలో 12 సార్లు ప్లేఆఫ్స్‌కు చేరిన జట్టు.. 10 ఐపీఎల్ ఫైనల్స్‌లో భాగమైంది. అయితే గత మూడు సీజన్లుగా సీఎస్కే ప్లే ఆఫ్స్‌కు కూడా అర్హత సాధించలేకపోవడంతో జట్టు వ్యూహాలపై విమర్శలు వెల్లువెత్తాయి. వయసు మీద పడిన ఆటగాళ్లపై అధికంగా ఆధారపడటం, ధోని చుట్టూ జట్టు ప్రణాళికలు తిరగడం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సీజన్‌లో ధోని గాయం చుట్టూ నెలకొన్న అనిశ్చితి కూడా జట్టుపై ప్రభావం చూపిం దని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఫ్లెమింగ్ వారసుడిగా కొత్త ఆలోచనలు, వ్యూహాలతో ముందుకు వెళ్లే కోచ్ కోసం సీఎస్కే చూస్తోంది.

# స్పోర్ట్స్

## ఫిజిక్స్ ఒలింపియాడ్ 2026: భారత్‌కు ఐదు స్వర్ణాలు





ఇంటర్నెట్ డెస్క్:

అంతర్జాతీయ వేదికపై భారత విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. కొలంబియా వేదికగా జరిగిన 56వ అంతర్జాతీయ ఫిజిక్స్ ఒలింపియాడ్‌లో భారత్ ఐదు స్వర్ణాలు కైవసం చేసుకుంది. దీంతో భారత్ సంయుక్తంగా ప్రపంచ నంబర్ 1 స్థానాన్ని దక్కించుకుని చరిత్ర సృష్టించింది. జులై 4 నుంచి 12 వరకు జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో 87 దేశాల నుంచి 381 విద్యార్థులు పాల్గొన్నారు. భారత్ తరఫున పాల్గొన్న ఐదుగురు విద్యార్థులు.. ఐదు స్వర్ణాలు గెలుచుకోవడం దేశానికి అరుదైన ఘనతగా నిలిచింది. పుణెకు చెందిన జైన్, ఇండోర్‌కు చెందిన రిద్దేశ్ అనంత్, ఢిల్లీకి చెందిన రిషిత్ గార్గ్, ముంబైకి చెందిన శ్రేష్ఠ్ సుర్యా, అహ్మదాబాద్‌కు చెందిన జోషి స్వర్ణాలు గెలుచుకున్నారు. ఈ పోటీల్లో భారత జట్టుకు టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్) పరిధిలోని హోమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బీసీఎస్ఈ) శిక్షణ, మార్గదర్శకత్వం అందించింది. అణుశక్తి శాఖ ఆధ్వర్యంలో పనిచేసే ఈ సంస్థ జాతీయ సైన్స్ ఒలింపియాడ్ కార్యక్ర మాన్ని నిర్వహిస్తూ ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి అంతర్జా తీయ స్థాయికి తీర్చిదిద్దుతోంది. ఈ విజయంతో భారత విద్యార్థుల శాస్త్రీయ ప్రతిభ మరోసారి ప్రపంచానికి చాటినట్లు అయిందని అధికా రులు పేర్కొన్నారు. భౌతికశాస్త్రంపై మరింత మంది విద్యార్థుల్లో ఆసక్తి పెరగడంతో పాటు, భవిష్యత్తులో అంతర్జాతీయ ఒలింపియాడ్‌లలో పాల్గొనేందుకు ఈ విజయం స్ఫూర్తినిస్తుందని అభిప్రాయపడ్డారు.

# ‘వీరభద్రుని రహస్యం’ ( జీ 5) సిరీస్ రివ్యూ!

మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన ఒక వెబ్ సిరీస్ ఇప్పుడు ‘జీ 5’ ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి వచ్చింది. అనీ .. రఘు కుంచె .. అనూరాధ .. కమల్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సిరీస్ కి, భీమాగాని శ్రీవర్ధన్ రెడ్డి దర్శకత్వం వహించాడు. గ్రామీణ నేపథ్యంలో నడిచే ఈ సిరీస్, మొత్తం 60 ఎపిసోడ్స్ గా రూపొందినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం 10 ఎపిసోడ్స్ అందుబాటులో ఉన్నాయి. ఇంతవరకూ కథ ఎలా నడిచిందనేది ఇప్పుడు చూద్దాం. అది ‘వీరభద్రపురం’ అనే ఒక మారుమూల గ్రామం. అడవిని ఆనుకుని ఉన్న గ్రామం అది. ఆ గ్రామానికి యోగానందం( రఘు కుంచె) పెద్దగా ఉంటాడు. అతని తల్లి నాంచారమ్మ (అనూరాధ) పరమ గయ్యాళి. వడ్డీ వ్యాపారం చేస్తూ ఆస్తులు కూడబెడుతుంది. యోగానందం కొడుకు కార్తికేయ .. కూతుళ్లు కల్పన .. మరొకరు కావ్య. పట్నంలో మెడిసిన్ పూర్తి చేసిన కల్పన, అక్కడి నుంచి వస్తూ తన స్నేహితురాలైన ‘వెన్నెల’ (అనీ)ని వెంటబెట్టుకుని వస్తుంది. ఆ గ్రామస్తులంతా వీరభద్రస్వామిని ఇలవేల్పుగా కొలుస్తుంటారు. ఊరు మధ్యలో మర్రిచెట్టు సన్నిధినే వీరభద్రస్వామి ఆలయంగా వాళ్లంతా భావిస్తూ ఉంటారు. అక్కడే పాతకాలం నాటి ఒక ‘ధర్మగంట’ వ్రేళ్లడుతూ ఉంటుంది. ఆ ధర్మగంట మ్రోగింది అంటే, అన్యాయానికో .. అక్రమానికో పాల్పడుతున్న వారిని వీరభద్రస్వామి అంతం చేశాడని అర్థం. పొద్దుపోయిన తరువాత ఎవరూ కూడా ఇళ్లనుంచి బయటికి రారు. వీరభద్రస్వామి అంతం చేసినవారికి అంతక్రియలు చేయరు. యోగానందం ఆ శవాన్ని తీసుకుని వెళ్లి ‘గద్దల గుట్ట’పై వదిలేసి వస్తుంటాడు. అది ఆ కుటుంబానికి గల శాపం. ఇక తరచూ ఆ గ్రామంపై బందిపోట్లు దాడి చేస్తుంటారు. గ్రామస్తులు దాచుకున్న సొమ్మును దోచేసుకుని వెళు తుంటారు. కల్పనతో పాటు ఆ విలేజ్ లో అడుగుపెట్టిన వెన్నెల అక్కడ జరుగుతున్న తతంగాన్ని గురించి వింటుంది. నిజానికి ఆమె తన తండ్రి రామస్వామి ఆ విలేజ్ లో ఉన్నాడని తెలుసుకుని, అతనిని తీసుకుని వెళ్లడానికి వస్తుంది. ఒక వైపున తండ్రి ఆచూకీ తెలుసుకునే ప్రయత్నం చేస్తూనే, మిగతా విషయాలపై ఓ కన్నేస్తుంది. జరుగుతున్న సంఘటనలకు వీరభద్రస్వామి కారకుడైతే, అతనిపైనే యాక్షన్ తీసుకోవాలని పోలీస్ ఆఫీసర్ రవికి ఫిర్యాదు చేస్తుంది. వీరభద్రస్వామికి ఎదురెళ్లవద్దని స్థానికులు చెప్పినా వెన్నెల వినిపించుకోదు. ఆమె తీసుకున్న ఆ నిర్ణయం వలన ఎలాంటి పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుంది? కొంతమంది కథను ముగించడం కోసం నిజంగానే వీరభద్రస్వామి రంగంలోకి దిగుతున్నాడా? బందిపోటు దొంగలకు నాయకుడు ఎవరు? వెన్నెల తన తండ్రి జాడ తెలుసుకోగలుగుతుందా? అనేది మిగతా కథ. ఈ కథ 1972 - 1992 మధ్య కాలంలో జరుగుతుంది. వీరభద్రపురంలో అందరికీ ఇలవేల్పుగా ఉన్న వీరభద్రుడి వైపు నుంచి ..ఆ గ్రామాన్ని దోచుకుంటున్న బందిపోట్ల వైపు నుంచి .. ఆ విలేజ్ లో వడ్డీ వ్యాపారం చేసే నాంచారమ్మ వైపు నుంచి .. తన తండ్రి జాడ తెలుకోవడానికి ఆ గ్రామంలోకి అడుగుపెట్టిన వెన్నెల వైపు నుంచి ఈ కథ నడుస్తూ ఉంటుంది. ఈ నాలుగు కోణాల వైపు నుంచి ఆసక్తిని రేకెత్తించడానికి దర్శకుడు తనవంతు ప్రయత్నం చేశాడు. జరుగుతున్న హత్యలకు నిజంగానే వీరభద్రుడు కారకుడా? దోచేసిన సొమ్మును బందిపోట్లు ఎక్కడ దాస్తున్నారు? నాంచారమ్మ దురాశ ఎలాంటి పరిణామాలకు దారితీస్తుంది? వెన్నెల తండ్రి ఎవరు? అతణ్ణి కలుసుకోవడానికి ఆమె ఎందుకు ఆరాట పడుతోంది? అనే అంశాలు కుతూహలాన్ని పెంచుతూ ముందుకు సాగుతుంటాయి. ఈ నాలుగు ట్రాకులతో సంబంధం కలిగిన మిగతా పాత్రలు తెరపైకి వచ్చి వెళు తుంటాయి. వాటిలో కొన్ని ప్రాధాన్యతను కలిగినవి కూడా కనిపిస్తాయి. ‘వీరభద్రుని రహస్యం’ అనే ఈ సిరీస్ ను చూస్తుంటే, గతంలో జెమినీ టీవీలో వచ్చిన ‘మర్మదేశం’ సీరియల్ గుర్తుకు వస్తుంది. వీరభద్రస్వామి ఆలయ నేపథ్యం .. అడవిని ఆనుకుని ఉన్న విలేజ్ .. తెల్లగుర్రం .. అందరూ చెప్పుకునే ఓ గుట్ట వంటి నేపథ్యాలతో, గతం - వర్తమానానికి సంబంధించిన కథను పక్కపక్కనే చూపిస్తూ వెళ్లడం వంటి పోలికలతో ఈ సిరీస్ నడవడం కనిపి స్తుంది. అయితే ఆ సీరియల్ స్థాయిలో ఈ కథను నడిపించగలిగారా అంటే .. లేదనే చెప్పవలసి ఉంటుంది.






## రాముడిగా మహేశ్, రావణుడిగా ఎన్టీఆర్: వైరల్ అవుతున్న ‘రామాయణం’ ఏఐ ట్రైలర్

కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతతో రూపొందించిన ‘రామాయణం’ ఫ్యాన్ మేడ్ ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఈ వీడియోలో శ్రీరాముడిగా మహేశ్ బాబును, రావణుడిగా జూనియర్ ఎన్టీఆర్‌ను చూపించడంతో నెటిజన్ల నుంచి విశేష స్పందన లభిస్తోంది. బాలీవుడ్ దర్శకుడు నితేశ్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న ‘రామాయణ్’ చిత్ర అధికారిక ట్రైలర్ విడుదల కావడానికి కొద్ది రోజుల ముందే ఈ ఏఐ వీడియో వెలుగులోకి రావడం విశేషం.ఓ యూట్యూబ్ ఛానెల్ రూపొందించిన ఈ ట్రైలర్‌లో మహేశ్ బాబు (రాముడు), జూనియర్ ఎన్టీఆర్ (రావణుడు), కీర్తి సురేశ్ (సీత), జాన్వీ కపూర్ (మండోదరి)లను ఏఐ పరిజ్ఞానంతో అత్యంత సృజనాత్మకంగా ఆవిష్కరించారు. ముఖ్యంగా సీతాపహరణం సమయంలో రాముడి వేదనను, పరమ శివభక్తుడిగా రావణుడిని చూపించిన తీరు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.వాస్తవానికి, నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న ‘రామాయణ్’ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, కన్నడ స్టార్ యశ్ రావణుడిగా నటిస్తున్నారు. ఈ చిత్రంతోనే సాయి పల్లవి బాలీవుడ్ అరంగేట్రం చేస్తుండటం గమనార్హం. అలాగే హనుమంతుడిగా సన్నీ డియోల్, మండోదరిగా కాజల్ అగర్వాల్ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, డీఎన్ఈజీ, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంస్థలు ఈ భారీ ప్రాజెక్టును సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.



## “నాకిద్దరు కూతుళ్లు ఉన్నారు.. ఉద్యోగం ఇవ్వండి”.. తండ్రి కష్టాలను గుర్తుచేసుకున్న భాగ్యశ్రీ బోర్సే

‘లెనిన్’ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి భాగ్యశ్రీ బోర్సే. తాజాగా చిన్ననాటి జీవితంలోని కష్టాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగ వ్యాఖ్యలు చేసింది. తాను పుట్టిన వెంటనే తండ్రి ఉద్యోగం కోల్పోయారని, ఆ తర్వాత కుటుంబం ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు చెప్పింది. తమది దిగువ మధ్యతరగతి కుటుంబమని, చిన్నప్పటి నుంచి తల్లిదండ్రులు తమ కోసం ఎంత కష్టపడ్డారో కళ్లారా చూశానని తెలిపింది.ఇంట్లో ప్రతి రూపాయిని ఎంతో జాగ్రత్తగా ఖర్చు చేసేవారని భాగ్యశ్రీ చెప్పింది. రూ.10 పచ్చిమిర్చి, రూ.10 పాలకూర కొనుగోలు చేసిన వివరాలనూ నోట్‌బుక్‌లో రాసుకునేవారని, ఒక వారం రూ.300 ఖర్చయితే తర్వాతి వారం ఎలా గడపాలా అని తల్లిదండ్రులు ఆలోచించేవారని గుర్తు చేసుకుంది. చిన్నతనంలో డబ్బు విలువ తెలియకపోయినా, పెరిగేకొద్దీ తల్లిదండ్రుల కష్టాలు అర్థమయ్యాయని వివరించింది. తన జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేని ఓ సంఘటనను భాగ్యశ్రీ గుర్తు చేసుకుంది. “నాకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.. దయచేసి నాకు ఉద్యోగం ఇవ్వండి” అంటూ తన తండ్రి ఒకరి వద్ద వేడుకున్నారని తెలిపింది. చిన్న వయసులో తండ్రిని ఆ స్థితిలో చూడటం చాలా బాధ కలిగించిందని చెప్పింది. అప్పుడే ఆయన మళ్లీ ఎప్పుడూ అలాంటి పరిస్థితిని ఎదుర్కోకూడదని నిర్ణయించుకున్నానని, జీవితంలో తాను సాధించాలనుకున్న ప్రతి లక్ష్యం వెనుక తల్లిదండ్రులే ప్రేరణగా ఉన్నారని వెల్లడించింది. ఔరంగాబాద్‌కు చెందిన భాగ్యశ్రీ బోర్సే కొంతకాలం నైజీరియాలో చదువుకుని, తర్వాత ముంబైలో మోడలింగ్ ప్రారంభించింది. బాలీవుడ్‌లో చిన్న పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమెకు రవితేజ సరసన నటించిన ‘మిస్టర్ బచ్చన్’ సినిమా మంచి గుర్తింపు తీసుకొచ్చింది. అనంతరం విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్, రామ్ పోతినేని వంటి హీరోలతో నటించింది. ఇటీవల అఖిల్ అక్కినేని సరసన నటించిన ‘లెనిన్’ సినిమాతో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

# ‘పెదనాన్నా, మీ ప్రేమ వెలకట్టలేనిది’ చిరంజీవి ట్వీట్ పై స్పందించిన అఖిల్

అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటించిన ‘లెనిన్’ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించింది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి చిత్ర బృందాన్ని అభినందిస్తూ, అఖిల్ నటనపై ప్రశంసల జల్లు కురిపించారు. మెగాస్టార్ స్పందించడంపై అఖిల్ ‘ఎక్స్’ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్ర విజయంపై చిరంజీవి “ఎక్స్” వేదికగా స్పందిస్తూ, “లెనిన్ చిత్రానికి వస్తున్న ఆదరణ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. అఖిల్ నాకు మరో కొడుకు లాంటి వాడు. ప్రతి సినిమాతో నటుడిగా తను ఎదుగుతుండటం సంతోషాన్నిస్తోంది” అని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాతతో పాటు సహనటుడు నాగార్జునకు, చిత్ర యూనిట్ సభ్యులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియ జేశారు. చిరంజీవి చేసిన పోస్ట్‌పై అఖిల్ కృతజ్ఞతలు తెలుపుతూ స్పందించారు. “పెదనాన్నా, మీ ప్రేమ ఎప్పుడూ వెలకట్టలేనిది. మీ మద్దతుకు ధన్యవాదాలు” అని ట్వీట్ చేశారు. ఇంకా సినిమా చూడని వారు థియేటర్లకు వెళ్లి వీక్షించాలని ఈ సందర్భంగా అఖిల్ కోరారు. మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వంలో తెరకెక్కిన ‘లెనిన్’ జూలై 10న విడుదలైంది. ఈ యాక్షన్ డ్రామాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న ఈ చిత్రం అఖిల్ కెరీర్‌లోనే భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. కేవలం తొలి వీకెండ్‌లోనే డిస్ట్రిబ్యూటర్లు తమ పెట్టుబడులను రాబట్టుకోవడం గమనార్హం.



Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449